# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 63 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 30-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




పెట్రోల్ కొరతపై వైసీపీదే కుట్ర: మంత్రి పార్థసారథి



మేము లేకుంటే మీరుఫ్రెంచ్ మాట్లాడేవాళ్లు

## వైసీపీ పాలనను విధ్వంసంతో పోలిక



- కష్టపడితే సాధారణ కార్యకర్తకు కూడా పోలిట్ బ్యూరోలో చోటు: నారా లోకేశ్
- నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు వెచ్చించినట్లు వెల్లడి
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు పెరిగాయన్న మంత్రి

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయని కార్యకర్తల కష్టం వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని - మిగతా 2 లో

## ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు



- స్టాక్ ఉంచుకుని 'నో స్టాక్' బోర్డులు పెట్టే బంకులపై కఠిన చర్యలకు మంత్రి ఆదేశాలు
- ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత రాకుండా చూడాలన్న మంత్రి
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశాలు

ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ఏపీ - మిగతా 2 లో

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్

- ఆర్టీజీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- టెక్నాలజీ వినియోగంపై దిశానిర్దేశం
- కర్నూలు డ్రోన్ సిటీ తొలి దశ పనులను జూలై నాటికి పూర్తి చేయాలని ఆదేశం
- ప్రైవేట్ సీసీ కెమెరాల డేటాను కూడా ప్రభుత్వ వ్యవస్థతో అనుసంధానించాలని సూచన
- శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అనుసంధానించి వేగంగా స్పందించేలా చర్యలు




2లో

రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు అందించే ప్రతీ సేవను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను

## ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్స్ సంచలనం

విజయ్ టీవీకే పార్టీకి 120 సీట్లు



- టీవీకేకు 120 సీట్ల వరకు ఛాన్స్
- డీఎంకే కూటమికి ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్స్ షాక్
- కింగ్ మేకర్‌గా మారనున్న నటుడు విజయ్
- సోమవారం వెలువడనున్న తుది ఫలితాలు

హోరాహోరీగా సాగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'డీఎంకే' పార్టీనే మళ్లీ అధికారంలోకి రానున్నట్లు మెజారిటీ ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడించాయి. కానీ, ఎన్డీటీవీ-యాక్సిస్ మై ఇండియా సర్వే మాత్రం రాష్ట్రంలో పెను సంచలనం నమోదు కాబోతున్నట్లు వెల్లడించింది. ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన 'తమిళ వెట్రి - మిగతా 2 లో

# ఆధార్, మీ సేవ సమస్యలు ప్రభుత్వానికి పట్టవా...!

- పరిష్కారం కోసం పలు యూనియన్ల పోరాటం
- యూనియన్ల అధిపత్య పోరులో నలుగుతున్న ఆపరేటర్లు
- ఆధార్ పెండింగ్ అమౌంట్ చెల్లిస్తేనే మీసేవ లాగిన్ ఇస్తాం అంటున్న ఏజెన్సీ
- లక్షల రూపాయలు ఉన్నట్టుండి కట్టాలంటే ఎలా అంటున్న ఆపరేటర్లు
- ఆధార్, మీసేవ సర్వీసులు ఇవ్వాలంటున్న ఆపరేటర్లు
- నెలవారీగా చెల్లిస్తాం అంటున్న ససేమిరా అంటున్న ఈ ఎస్ డి అధికారులు

**అఖండ భూమి: విజయవాడ: ఏప్రిల్ 30:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో దాదాపు 15 సంవత్సరాల క్రితం ఈ సేవ పేరిట ప్రజలకు వివిధ రకాల సేవలను అందించేందుకు శ్రీకారం చుట్టడం జరిగింది. అనంతర కాలంలో ఈ సేవ కాస్త మీసేవగా మారింది. రాష్ట్రం




విడిపోయినప్పటికీ మీసేవ కేంద్రాల ద్వారా వందలాది రకాల సేవలను ప్రజలు ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లకుండానే అందిస్తూ ఆయా మీసేవ ఆపరేటర్లు అటు ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తూ, సంబంధిత ఏజెన్సీల ద్వారా నిరుద్యోగులుగా ఉన్న ఆపరేటర్లు మీసేవల ద్వారా ఉపాధి పొందుతూ వచ్చారు. 2019లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ఏర్పాటుకు మీ సేవలు 90% మేర కనుమరుగైపోవడంతో పాటు వాటిని నమ్ముకుని ఆపరేటర్లుగా పనిచేస్తున్న నిరుద్యోగులు వారి కుటుంబాలు

## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

- రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!
- చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించడం లేదని విమర్శ
- అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని వ్యాఖ్య
- ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందన్న ట్రంప్



ఇక నుంచి తాను మంచివాడిగా ఉండనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ, తాను రైఫిల్ పట్టుకున్నట్లు ఉన్న ఫొటోను ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి ఆయన మరోసారి హెచ్చరిక జారీ చేశారు. చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించలేకపోతోందని విమర్శించారు. అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని అన్నారు. ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. ఇక మీదట తాను అంత మంచివాడిగా ఉండనని పేర్కొన్నారు. - మిగతా 2 లో

## రాయబారికి సమన్లు జారీ చేసిన యూకే ప్రభుత్వం

- ఇరాన్ ఎంబసీ పోస్టు రాయబారికి యూకే సమన్లు
- యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని ఇరాన్ పోస్టు
- దేశాన్ని శత్రువులకు అప్పగించే బదులు ప్రాణాలు అర్పిద్దామని పిలుపు
- ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టు ఆందోళనకరమైనదనే అభిప్రాయాలు



యూకేలోని ఇరాన్ రాయబార కార్యాలయం, ఆ దేశంలో నివసిస్తున్న ఇరానీయులను ఉద్దేశించి చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఇరానీయులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా - మిగతా 2 లో

## కవితకు 'టీఆర్ఎస్' షాక్

పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!



- ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ
- 2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి
- టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు - మిగతా 2 లో

## ఎన్నికల తర్వాత కుంభకర్ణ

రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ,



- రేవంత్ రెడ్డి తాను మారిన మనిషినని చెబుతున్నారన్న కేటీఆర్
- ఎన్నికల తర్వాత కుంభకర్ణుడయ్యాడు కాబట్టి ఆయన చెప్పింది నిజమేనని చురక
- ఈ దుర్మార్గపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకోవాలన్న కేటీఆర్

తాను మారిన మనిషినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆయన చెప్పినదాంట్లో నిజం ఉందని - మిగతా 2 లో

# తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం.!

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..
- తుమ్మిడి హెట్టి బ్యారేజ్ ని ఎంత ఎత్తున నిర్మించాలి..
- ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.
- సీఎం రేవంత్ రెడ్డి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణంను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు





2లో

ఎంత ఎత్తు నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్

## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

మొదటిపేజీ తరువాయి - పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంబన నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.౦

## ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్స్ సంచలనం

మొదటిపేజీ తరువాయి - కళగం' (టీవీకే) తన తొలి ఎన్నికల సమయంలోనే అధికార డీఎంకే కూటమికి గట్టి పోటీనిస్తూ కింగ్‌మేకర్‌గా అవతరించనున్నట్లు తెలిపింది. ఎన్డీటీవీ-యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకారం.. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే 98 నుంచి 120 స్థానాలను కైవసం చేసుకోనుంది. డీఎంకే కూటమి 92-110, ఏఐఏడీఎంకే కూటమి 22-32 సీట్లు దక్కించుకుంటాయని అంచనా వేసింది. ఇదే నిజమైతే దశాబ్దాలుగా సాగుతున్న డీఎంకే, ఏఐఏడీఎంకే రాజకీయాలకు తెరపడి కొత్త శకం మొదలవుతుంది. కనిష్ఠంగా 98 సీట్లు గెలుచుకున్నా విజయ్ పార్టీ కింగ్ మేకర్‌గా లేదా ప్రధాన శక్తిగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. సోమవారం తుది ఫలితాలు వెలువడనున్నాయి.

ఇతర సర్వేల అంచనాలు

పీపుల్స్ పల్స్: డీఎంకే కూటమికి 125-145, ఏఐఏడీఎంకేకు 65-80 సీట్లు.

ప్రజా పోల్: డీఎంకే కూటమికి 148-168 స్థానాలు వస్తాయని, టీవీకే కేవలం 1-9 సీట్లకే పరిమితం అవుతుందని పేర్కొంది.

కామాఖ్య అనలిటిక్స్: డీఎంకే (78-95), ఏఐఏడీఎంకే (68-84) సీట్లతో పాటు విజయ్ పార్టీకి 67-81 సీట్లు వస్తాయని అంచనా వేసింది.

జేవీసీ: ఈ సంస్థ మాత్రం ఏఐఏడీఎంకే కూటమికి అత్యధికంగా 128-147 సీట్లు వస్తాయని భిన్నమైన ఫలితాన్ని ఇచ్చింది.

## కవితకు 'టీఆర్ఎస్' షాక్

మొదటిపేజీ తరువాయి - తుపాకుల బాలరంగం షాకిచ్చారు. కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారడంతో బాలరంగం తన పార్టీని 2023లో రిజిస్టర్ చేయించారు. ఈ నేపథ్యంలో కవిత 'టీఆర్ఎస్' పార్టీని రిజిస్టర్ చేయవద్దని, అలా చేస్తే తన పార్టీకి నష్టం జరుగుతుందని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన టీఆర్ఎస్ పార్టీని ఎన్నికల సంఘం 2023లో రిజిస్టర్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుతో పది నియోజకవర్గాల్లో పోటీ చేసినట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తుపాకుల బాలరంగం 'టీఆర్ఎస్' సంక్షిప్త నామంతో పార్టీని స్థాపించారు. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీని స్థాపించారు. కవిత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ సంక్షిప్త నామం వచ్చేలా ఆమె పార్టీని ప్రకటించారు.

## వైసీపీ పాలనను విధ్వంసంతో పోలిక

మొదటిపేజీ తరువాయి - మంత్రి నారా లోకేశ్ అన్నారు. వారి సంక్షేమం కోసం ఇప్పటికే రూ.160 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ తెలుగువారికి గుర్తింపునిస్తే, చంద్రబాబు ఈ జాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. మంగళగిరిలో జరిగిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

### అందరం కలిసే ముందుకు..

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు పెరిగాయని లోకేశ్ అన్నారు. కానీ, తనలో ఏమాత్రం అహంకారం లేదని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానని, అందరినీ కలుపుకొని ముందుకెళతానని చెప్పారు. మహానాడులో తీసుకున్న ఆరు కీలక నిర్ణయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల పనితీరును గమనించేందుకే 'మై టీడీపీ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. కష్టపడితే సాధారణ కార్యకర్తకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు దక్కుతుందని భరోసా ఇచ్చారు.

### అబద్ధాలపై సమరం

వైసీపీ పాలనను 'విధ్వంసం'తో పోల్చిన లోకేశ్, తమ లక్ష్యం కేవలం 'అభివృద్ధి' అని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు ప్రచారం చేసే అసత్యాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. అహంకారం పెరిగితే ఏమవుతుందో 2024 ఎన్నికల ఫలితాలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. జగన్ పార్టీది కేవలం క్రెడిట్ చోరీ జబ్బు మాత్రమేనని, ఆ పార్టీకి ఎండ్ కార్డ్ వేసే బాధ్యత పసుపు సైన్యానిదేనని ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్నికల తర్వాత కుంభకర్ణ

మొదటిపేజీ తరువాయి - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీరశూరకర్ణ అయితే, ఎన్నికల తర్వాత కుంభకర్ణుడు అయ్యాడని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఆయన పాలమూరు బిడ్డ, ఇప్పుడు కనీసం పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోని బిడ్డ అని ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూలు, పాలమూరులలోనే రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే సిగ్గనిపించడం లేదా అని మండిపడ్డారు. విద్యుత్ ఇవ్వడం లేదని, గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని, రైతు బంధు ఖాతాల్లో పడటం లేదని, వీటికి ఆయనకు సిగ్గనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు తిడుతుంటే తనకు పైశాచిక ఆనందం వస్తుందని రేవంత్ రెడ్డి చెబుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాలు, మండలాల్లో ఉండే సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మరో సంవత్సరం తర్వాత రేవంత్ రెడ్డి చెబితే, కూర్చున్న కుక్క కూడా లేవదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దుర్మార్గపు, అరాచకపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకుంటే, చివరి ఏడాది అంతా ఎన్నికల హడావుడి ఉంటుందని అన్నారు.

## రాయబారికి సమన్లు జారీ చేసిన యూకే ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి - ఉండాలని 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని, దేశాన్ని వారికి అప్పగించే బదులు మనమంతా ప్రాణాలను అర్పిద్దామని యూకేలో నివసిస్తున్న తమ పౌరులకు పిలుపునిచ్చింది. దేశంకోసం ఆత్మబలిదానానికి సిద్ధంగా ఉండాలని, అలాంటివారు తమను సంప్రదించాలని కోరింది. అయితే ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టుపై విమర్శలు వస్తున్నాయి. ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టు అనుచితమైనదని, ఆందోళనకరమైనదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇరాన్ దౌత్య కార్యాలయం చేసిన పోస్టు, ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని యూకే అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పోస్టు చేసినందుకు ఆ దేశ రాయబారి సయ్యద్ అలీ మౌసావినికి సమన్లు జారీ చేశారు. అయితే ఇరాన్ రాయబార కార్యాలయం తమ పోస్టును సమర్థించుకోవడం గమనార్హం. ఇది దేశభక్తికి, దేశంపై విధేయతకు సంబంధించినదని పేర్కొన్నారు. హింసను ప్రోత్సహిస్తున్నట్లు కాదని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇరానీయులు ఎల్లప్పుడూ తమ మాతృభూమి పరిరక్షణకు ముందుంటారని తెలిపింది. యుద్ధంలో ప్రాణత్యాగానికి తనతో సహా ఇరాన్ పౌరులు సిద్ధంగా ఉండాలని ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు



మొదటిపేజీ తరువాయి - పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, అక్రమాలపై మంత్రి నాదెండ్ల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంధన బంకుల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. కొన్ని బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ 'నో స్టాక్' బోర్డులు పెట్టి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారని, అలాంటి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంధన లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలు చేస్తున్న 'రేషన్ పద్ధతి'ని కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా ఆక్వా, వరి రైతులకు వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఇంధన కొరతపై తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిని గుర్తించి, వెంటనే కేసులు నమోదు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఇంధనం పోయడానికి నిరాకరిస్తున్న బంకులపై 1967 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో బంకుల మూసివేత గణనీయంగా తగ్గిందని, చమురు కంపెనీల నుంచి ఇంధన సరఫరా కూడా మెరుగుపడిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్

మొదటిపేజీ తరువాయి - ఆదేశించారు. అన్ని సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకువస్తే, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం నాడు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) పనితీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నాలజీని ప్రభుత్వ పాలనలో విరివిగా వినియోగించుకోవడంపై పలు కీలక నిర్దేశాలు చేశారు. ప్రస్తుతం 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,035 సేవలను అందిస్తున్నామని, ఈ విధానం ప్రారంభమైన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 54 లక్షల మంది పౌరులు 1.78 కోట్ల సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 24 లక్షల మందికి పైగా వాట్సాప్ ద్వారా సేవలు ఎలా పొందాలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ పురోగతిని అభినందించిన ముఖ్యమంత్రి, మిగిలిన అన్ని సేవలను కూడా నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్ వేదికపైకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

### శరవేగంగా డ్రోన్ సిటీ.. జూలైకి తొలి దశ పూర్తి చేయాలి

కర్నూలు జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న డ్రోన్ సిటీ మొదటి దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఇప్పటికే డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారైందని, ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మే నెల రెండో వారంలో ఈ కంపెనీలు తమ నిర్మాణ పనులను ప్రారంభించనున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, డ్రోన్ సిటీ మొదటి దశ పనులను ఈ ఏడాది జూలై నాటికి కచ్చితంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ఇది రాష్ట్రానికి టెక్నాలజీ రంగంలో గర్వకారణంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

### నేర నియంత్రణ, శాటిలైట్ డేటా వినియోగంపై దృష్టి

రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతోందని అధికారులు తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ అత్యుత్తమంగా ఉందని, దీని ఫలితంగా నేరాలను నియంత్రించడం, నేరస్తులను గుర్తించడం, మిస్సింగ్ కేసులు, వాహనాల దొంగతనాల వంటివి వేగంగా పరిష్కారం అవుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ కెమెరాలతో పాటు, సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ఏర్పాటు చేసుకున్న కెమెరాల డేటాను కూడా ప్రభుత్వ వ్యవస్థతో ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా, శాటిలైట్ డేటాను ఆర్టీజీఎస్‌కు అనుసంధానించి, విపత్తులు లేదా అత్యవసర పరిస్థితులను ముందుగానే పసిగట్టి, వేగంగా స్పందించేలా కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఇటీవల శేషాచల అడవుల్లో జరిగిన అగ్నిప్రమాదాన్ని ప్రస్తావిస్తూ, శాటిలైట్ సమాచారం ఉండి ఉంటే మరింత వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. అలాగే, ఇటీవల తలెత్తిన ఇంధన సరఫరా సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించిందని, అయితే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో గుర్తించి, నివారించే దిశగా సాంకేతికతను వాడుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# బెంగాల్‌లో ముగిసిన చివరి దశ పోలింగ్

మొదటిపేజీ తరువాయి - రెండో మరియు చివరి విడత పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగిసింది. అప్పటికే క్యూలైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. కాగా, నేటి పోలింగ్ సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో చెదురుమదురు ఘర్షణలు జరిగాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. సాయంత్రం 5 గంటల సమయానికి ఏకంగా 89.90 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. ఇది ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలతో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల భవితవ్యం తేలనుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయకంగా బలమైన దక్షిణ బెంగాల్, కోల్‌కతా ప్రాంతాల్లో ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. 2021లో ఈ 142 స్థానాల్లో టీఎంసీ 123 సీట్లు గెలుచుకోవడంతో, ఈసారి కూడా అదే ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. 2,400 కంపెనీలకు పైగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించింది.

### భబానీపూర్‌పైనే అందరి దృష్టి

ఈ ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజకవర్గం భబానీపూర్. ఇక్కడ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. దీంతో ఈ స్థానంలో హోరాహోరీ పోరు నెలకొంది. వీరితో పాటు టీఎంసీ మంత్రులు ఫిర్హాద్ హకీమ్, అరూప్ బిస్వాస్, శశి పాంజా వంటి ప్రముఖులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అభిషేక్ బెనర్జీ, మిథున్ చక్రవర్తి, మహువా మొయిత్రా వంటి ప్రముఖ నేతలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఘర్షణలు, ఆరోపణలు

ఎన్నికల సందర్భంగా నదియా జిల్లాలోని చాప్రా, శాంతిపూర్, భాంగర్, హూగ్లీలోని ఖానాకుల్ వంటి ప్రాంతాల్లో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కొన్నిచోట్ల ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు, కేంద్ర సాయుధ బలగాలు, ఎన్నికల పరిశీలకులు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, బయటి వ్యక్తులు పోలింగ్ బూత్‌లలోకి చొరబడుతున్నారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అదే సమయంలో, ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువత ఎలాంటి భయాలకు తావివ్వకుండా రికార్డు స్థాయిలో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

# మమత కోటలో బీజేపీ పాగా వేస్తుందా?

మొదటిపేజీ తరువాయి - 142 స్థానాలకు బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మధ్య ఈ ఎన్నికలు హోరాహోరీ పోరుగా మారాయి. కాంగ్రెస్, సీపీఐ(ఎం) వంటి పార్టీలు బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ టీఎంసీ, బీజేపీ మధ్యనే నెలకొంది. తొలి విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 93.17 శాతం ఓటింగ్ నమోదు కావడంతో రెండో విడతలో కూడా భారీగా ఓటర్లు తరలివస్తున్నారు. ఉదయం నుంచే పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఏప్రిల్ 23న ఉత్తర బెంగాల్‌లోని 152 నియోజకవర్గాల్లో జరిగిన మొదటి విడత పోలింగ్‌లో నమోదైన అధిక ఓటింగ్ శాతం తమకు అనుకూలమని టీఎంసీ, బీజేపీ రెండు పార్టీలూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

### టీఎంసీ కంచుకోటపై బీజేపీ గురి

తాజాగా పోలింగ్ జరుగుతున్న దక్షిణ బెంగాల్ ప్రాంతం, గత 15 ఏళ్లుగా తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుచుకున్న 77 స్థానాల్లో కేవలం 18 మాత్రమే ఈ ప్రాంతం నుంచి ఉన్నాయి. కోల్‌కతా, హౌరా, నార్త్, సౌత్ 24 పరగణాలు, నాడియా, హూగ్లీ వంటి కీలక జిల్లాలున్న ఈ ప్రాంతంలో ఆధిక్యం సాధించిన పార్టీయే అధికారాన్ని చేజిక్కించుకుంటుంది. అందుకే, ఈసారి దక్షిణ బెంగాల్‌ను కైవసం చేసుకునేందుకు బీజేపీ తన పూర్తి రాజకీయ శక్తిని మోహరించింది. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల వరకు ఇక్కడ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

### కీలకమైన పోటీలు.. ఓటర్ల జాబితా వివాదం

ఈ విడతలో అందరి దృష్టి భవానీపూర్ నియోజకవర్గంపైనే ఉంది. ఇక్కడ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. 2021లో నందిగ్రామ్‌లో మమతను ఓడించిన సువేందు, మరోసారి ఆమెపై పోటీకి దిగడంతో ఇది దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది. మరోవైపు, 64 అసెంబ్లీ స్థానాలున్న నార్త్, సౌత్ 24 పరగణాల

# ఆధార్, మీ సేవ సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..!

రోడ్డున పడిన పరిస్థితి అప్పట్లో నెలకొంది. 2024 ఎన్నికలకు ముందు మీసేవ ఆపరేటర్లు పలుమార్లు అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇప్పటి మంత్రి అయిన నారా లోకేష్ కు సమస్యలను విన్నవించుకోగా తాము అధికారంలోకి వస్తే మీ సేవలకు పునరువైభవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే వారు అధికారంలోకి వచ్చిన తరువాత మీ సేవలకు జీవం పోశారు. దీంతో రాష్ట్రంలోని మీసేవ ఆపరేటర్లు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు చాలా సంతోషించారు. కానీ అంతలోనే మీసేవ లాగిన్లు ఆపరేటర్లకు ఇవ్వాలంటే కొందరు ఆపరేటర్లు గతంలో ఆధార్ కేంద్రాలను నిర్వహించారు కాబట్టి అందుకు సంబంధించిన బకాయిలను చెల్లిస్తే తప్ప మీసేవ లాగిన్ ఇవ్వడం కుదరదని చెప్పినట్టు కొందరు మీసేవ యూనియన్ నాయకులు మీసేవ, ఆధార్ ఆపరేటర్ల నెత్తిపై అనుబాంబు వేయడంతో ఆయా ఆపరేటర్లు ప్రస్తుతం నెత్తి నోరు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఇన్నేళ్లపాటు మీ సేవలు నిర్వహించుకోలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న ఆయా ఆపరేటర్ల కుటుంబాలు ఆధార్ కేంద్రాలు కాస్త వారి కుటుంబాలు నిలదొక్కుకునేందుకు ఆసరాగా నిలిచాయన్నది ఆపరేటర్ల నుండి వినిపిస్తున్న మాట. అయితే ఈఎస్డి అధికారులు గత మూడు నెలలుగా ఆధార్ కేంద్రాల నుండి ఆయా ఆపరేటర్లు బకాయి పడ్డ రూపాయలను ప్రభుత్వానికి చెల్లిస్తే తప్ప నూతన ఏజెన్సీ ద్వారా మీసేవ లాగిన్ ఇవ్వమని తెగేసి చెబుతుండడంతో ఆపరేటర్ల గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లు అయింది. ఒక్కసారిగా పెద్ద మొత్తంలో బకాయి పడ్డ ఆధార్ కేంద్రాల ఆపరేటర్లకు ప్రస్తుతం ఆయా డబ్బు చెల్లింపు కత్తి మీద సాములా మారింది. అటు గత ప్రభుత్వ హయాము నుండి కుటుంబ పోషనే భారమైన మీసేవ ఆధార్ ఆపరేటర్లకు ప్రస్తుతం సస్పెండ్ అయిన ఆధార ఆపరేటర్లకు, ప్రభుత్వానికి బకాయి పడ్డ ఆపరేటర్లకు ఆధార్, మీ సేవలను పునరుద్ధరిస్తే తద్వారా అటు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తూ, వాటి ద్వారా వచ్చే కమిషన్లు కొంత కుటుంబానికి వెచ్చించి మిగిలిన కొంత ప్రభుత్వానికి చెల్లిస్తామని అటువైపుగా ప్రభుత్వం కృషి చేసి తమ సమస్యలను పరిష్కరిస్తే తాము రోడ్డున పడకుండా ఉండే అవకాశం ఉంటుందని వందలాదిమంది మీసేవ, ఆధార్ ఆపరేటర్లు కోరుతున్నారు. అయితే అటువైపుగా ప్రభుత్వంలోని ఈఎస్డి అధికారులు చొరవ చూపడం లేదని ఆధార్ మీసేవ ఆపరేటర్లు పలువురి నుండి ఆందోళన వ్యక్తం అవుతోంది.

### యూనియన్ల మధ్య ఆధిపత్య పోరులో నలుగుతున్న ఆపరేటర్లు...

సీత కష్టాలు సీతవి పీత కష్టాలు పీతవి అన్నట్లుగా ఉన్న ఆధార్ మీసేవ ఆపరేటర్ల పరిస్థితిపై క్షుణ్ణంగా వారి పూర్తిస్థాయి స్థితిగతులను, అభిప్రాయాలను తీసుకొని ఆ దిశగా ఈ ఎస్ డి అధికారులతో మాట్లాడి అందరి ఆపరేటర్లకు న్యాయం చేయాల్సిన యూనియన్ నాయకుల్లోని కొందరు ఆపరేటర్లకు అన్యాయం చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఓ యూనియన్ నాయకులేమో ఈఎస్డి అధికారులతో మాట్లాడాము బకాయి పడ్డ ఆధార్ పైకంలో 30 లేదా 60 శాతం చెల్లిస్తే మీసేవ లాగిన్లు వస్తాయని చెబుతున్నట్లు సమాచారం. మరో యూనియన్ నాయకులేమో మన పరిస్థితులు కుటుంబ పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని ఇన్ని సంవత్సరాల పాటు సస్పెండ్ అయిన ఆధార కేంద్రాల ద్వారా కనీసం పూట గడవలేదని, ఇప్పుడిప్పుడే నూతన ఏజెన్సీ ద్వారా మీ సేవలకు పునర్ వైభవం కలగనుందని, ఇలాంటి సమయంలో డబ్బులు చెల్లిస్తేనే మీసేవ సర్వీసులు ఇస్తామని చెప్పడం సమంజసం కాదంటూ వారి అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకుపోయేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

### యూనియన్ల మధ్య ఆపరేటర్లు నలుగుతున్నారా..

రాష్ట్రవ్యాప్తంగా వందలాదిగా ఉన్న మీసేవ ఆపరేటర్లు కొందరు 2021 మధ్యకాలం నుండి ఆధార్ కేంద్రాలను కూడా నిర్వహిస్తూ వచ్చారు. అప్పట్లో కేవలం మీసేవ ఉన్న ఆపరేటర్ కు మాత్రమే, తప్పనిసరిగా ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్న సమ్మతితో జిల్లా కలెక్టర్ అనుమతితో ఆధార్ కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది. అప్పటినుండి మీసేవ కలిగిన కొందరు నిర్వాహకులు ఆధార్ కేంద్రాలను సైతం నిర్వహిస్తూ వచ్చారు. అప్పట్లో ఆయా మీ సేవలకు సర్వీస్ ప్రొవైడర్లు గా ఉన్న ఏపీ ఆన్లైన్, రామ్ ఇన్ఫో, కార్వే, హెచ్ సి ఎల్ లు అటు ఇస్ డి కి ఇటు ఆపరేటర్లకు మధ్య ఆయా సేవలు, లావాదేవీల విషయంలో బాధ్యతలు నిర్వర్తించేవిగా ఉండేవి. ఆధార్ ఆపరేటర్ గా సస్పెండ్ అయిన వారికి సస్పెండ్ పీరియడ్ ముగిసిన ఇప్పటివరకు ఆధార్ ఆపరేటర్ గా తిరిగి ఆయా కేంద్రాలను పునరుద్ధరించే విధంగా యూనియన్ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోగా ప్రస్తుతం మీ సేవ లాగిన్లు ఆధార్ బకాయిలు చెల్లిస్తేనే తప్ప ఇవ్వరని ఈఎస్డి అధికారులు చెబుతున్నారంటూ, వెంటనే బకాయి ఉన్న డబ్బులు చెల్లిస్తే మీసేవ లాగిన్లు యాక్టివేట్ చేస్తారని చెబుతున్నారు. మరోవైపు మరికొందరు యూనియన్ నాయకులు మాత్రం అసలే ఆధార్ సెంటర్లు లేక, మీ సేవలు లేక చేతిలో ఏమీ లేని మేము ఇప్పటికిప్పుడు అన్ని లక్షల రూపాయలను ఎలా చెల్లించగలరు, ముందు సస్పెండ్ అయిన ఆపరేటర్లకు వెంటనే ఆధార్ కేంద్రాలను యాక్టివ్ చేయడంతో పాటు మీసేవ లాగిన్ ఇస్తే వాటి ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో భాగంగా వచ్చే కమిషన్ డబ్బును ఈఎస్డి కి చెల్లించగలరు. ఇన్నేళ్లపాటు ఆపరేటర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులైన ఆపరేటర్లకు అవకాశం కల్పించి ప్రతినెల కొంత చొప్పున ఈఎస్డి కి చెల్లించడం ద్వారా అటు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించడంతోపాటు కొద్ది కొద్దిగా ఆపరేటర్ల నుండి చెల్లించాల్సిన బకాయి కూడా తీరుతుంది మరోవైపు వారి కుటుంబాలు కూడా జీవనం సాగించేందుకు వీలుంటుంది అన్న కోణంలో కొందరు యూనియన్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లు.. ఆయా యూనియన్ నాయకులు డబ్బులు కట్టాల్సిందే అంటూ కొందరు సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు కట్టవద్దని మరికొందరు చెబుతున్నడంతో ఆపరేటర్ల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యిలా మారింది.

### నాడు అక్రమాలకు తావు లేదు.. నేడేమో...

ఏళ్ల తరబడి మీసేవ నిర్వాహకులుగా పనిచేస్తున్న ఆపరేటర్లు కొందరు ఆయా ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆధార్ సేవలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సేవలను అందించేవారు. ఏదైనా చిన్న పొరపాట్లు తప్పులు జరిగితే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి ఆయా సమస్యలు వెళితే అప్పటికప్పుడే చర్యలు తీసుకునే వెసులుబాటు ఉండేది. తద్వారా ఆధార ఆపరేటర్లు భయం భక్తులతో నిబద్ధతతో సేవలను ప్రజలకు అందించేవారు. అలాంటి ఆధార ఆపరేటర్ ఐడీలు సస్పెండ్ కావడంతో అవి తిరిగి రియాక్టివేట్ చేయకపోవడంతో కొన్ని ఏజెన్సీల ద్వారా అనధికారికంగా, అక్రమంగా నిర్వహించే ఆధార్ కేంద్రాల పేరిట అటు ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఆధార్ కేంద్రం మంజూరు చేసేది ఒకచోట.. కేంద్రం నిర్వహణ మరోచోట. ఆధార్ కేంద్రం మంజూరు అయిన ఆపరేటర్ ఒకరు.. విధులు నిర్వర్తించేది మరొకరు.. యుఐడిఏఐ నిబంధనల మేరకు తీసుకోవాల్సిన సర్వీసు చార్జీల కంటే మూడు నుండి పది రెట్లు అధికంగా వసూలు చేస్తున్న ఆయా ఆధార్ కేంద్రాల నిర్వహకులు వెరసి వీరందరి నుండి అటు ప్రజలకు అటు ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతున్న ప్రభుత్వం అటువైపు చర్యలు తీసుకోవడం లేదని పలువురు నిబద్ధతతో పని చేసే ఆధార్ ఆపరేటర్లతో పాటు ఆధార్ సేవలు పొందిన ప్రజల నుండి వినిపిస్తున్న మాట. ఏజెన్సీల ద్వారా మాత్రం అప్పటికప్పుడు ఆధార్ ఎగ్జామ్ రాసి సర్టిఫికెట్ పొందిన వారికి ఆధార్ కేంద్రం మంజూరు అవుతూ ఉంది. కానీ పదుల సంవత్సరాలుగా ఆధార్ ఎగ్జామ్ రాస్తూ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఇప్పటికే ఆధార్ మీసేవ సర్వీసులను అందించిన సర్వీసు ఉన్న ఆపరేటర్లకు మాత్రం ఆధార్ కేంద్రాలు మంజూరు కావడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహించి ప్రస్తుతం సస్పెండ్ కు గురి అయ్యి ఉన్న ఆపరేటర్లకు మాత్రం ఆధార్ కేంద్రాలను ఇవ్వడంలో మాత్రం ఆయా సంబంధిత విభాగాల అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు ఆపరేటర్ల నుండి వినివస్తున్న మాట.

### మా నుండి ప్రభుత్వానికి ఆదాయం సమకూరదా..!

ఆధార్ కేంద్రాలు, మీ సేవల నిర్వహణ ద్వారా ప్రభుత్వ సేవలను కార్యాలయాల వద్దకు వెళ్లకుండా ప్రజలకు అందించడం ద్వారా ఆపరేటర్లకు ఉపాధి లభించడంతోపాటు, సర్వీస్ ప్రొవైడర్ ఏజెన్సీ ద్వారా అటు ప్రభుత్వానికి కూడా కాస్త కూసో ఆదాయాన్ని జనరేట్ చేసిన వారం అవుతాము కదా.. మరి అలాంటప్పుడు మాపై ఇంతలా డబ్బు కడితేనే సర్వీసులు ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అంటూ ఆపరేటర్లు వ్యధ చెందుతున్నట్లు తెలుస్తోంది. ఆయా సర్వీసులను మాకు తిరిగి పునరుద్ధరిస్తే కొన్ని నిబంధనలను ఏర్పాటు చేసి వాయిదాల పద్ధతిలో ప్రతినెల తాము ప్రజలకు సేవలు అందించడం ద్వారా వచ్చి కమీషన్లో కొంత భాగాన్ని ప్రభుత్వానికి చెల్లించడం ద్వారా తాము బకాయి పడ్డ మొత్తం తీరడంతో పాటు ప్రతినెలా అందించే సేవల ద్వారా వచ్చే కమిషన్లు కాస్తో కూసో తమ కుటుంబ జీవనానికి వాడుకునే వీలు ఉంటుందని, ఆ దిశగా ఏ యూనియన్ నాయకులైన ఏకతాటిపైకి చేరి మనస్పర్ధలు కృషి చేయాలని, అదేవిధంగా అధికారులు కూడా తమ పొట్ట కొట్టకుండా తమ కడుపు నింపేందుకు తమ కుటుంబాలు బజార్న పడకుండా ఉండేందుకు కాస్త కనికరం చూపాలని వేడుకుంటున్నారు.

## చిలకలూరిపేట పెట్రోల్ బంకులలో కలెక్టర్ కృతిక శుక్ల ఆకస్మిక తనిఖీ



**చిలకలూరిపేట ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట రూరల్ మండలంతోపాటుగా నియోజకవర్గ పరిధిలోనియడ్లపాడు మండలంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల బుధవారం పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనికి చేశారు తనికిల సందర్భంగా యడ్లపాడు మండలం తిమ్మాపురంలోని 'లలిత ఫిల్లింగ్ స్టేషన్ లో ఇంధన పంపిణీ తీరు, స్టాక్ రిజిస్టర్లు, సీసీటీవీ కెమెరాల పనితీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాలని మరియు నిబంధనల మేరకు నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు.డీజిల్ పెట్రోల్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వినియోగదారులకు ఇబ్బందులు కలగజేయకుండా డీజిల్ పెట్రోల్ పంపిణీ సక్రమంగా అందేలా చూసుకోవాలని సూచనలు చేశారు, స్టాక్ వివరాలను మరియు ధరలను వినియోగదారులకు తెలిసేలా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి, యడ్లపాడు తహశీల్దారు, ఎస్ఐ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్, డీజిల్ విషయంలో వాహనదారులను ఇబ్బందులకు గురి చేయవద్దని పెట్రోల్ బంక్ యజమానులకు తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ సూచించారు. బుధవారం చిలకలూరిపేట పట్టణంలోని భారత్ పెట్రోల్ బంకును ఆయన తనిఖీ చేపట్టారు. బంకులోని ఆయిల్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ ఎప్పుడు తెప్పించారు.. ఎంత ఉన్నది.. ఎంత అయిపోయిందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , వినియోగదారుల హక్కులను కాపాడటమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. బంక్ యజమానులు మరియు సిబ్బంది ముఖ్యంగా గుర్తు ఉంచుకోవలసింది ఏమిటంటే పెట్రోల్, డీజిల్ కొలతలలో ఎటువంటి తేడాలు ఉండకూడదని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.పెట్రోల్ బంకులో అందుబాటులో ఉన్న నిల్వల వివరాలను ప్రతిరోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు.

**కృత్రిమ కొరత సృష్టించవద్దు:** నిల్వలు ఉన్నప్పటికీ లేవని చెప్పి వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ కొనుగోలు మరియు విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. "ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో వినియోగదారులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలి. ఏదైనా ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేస్తాం."అని ఆయన హెచ్చరించారు ?ఈ తనిఖీలో తహశీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది మరియు బంక్ ప్రతినిధులు పాల్గొన్నారు. నిరంతరం ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు

## నందికొట్కూరు అర్బన్ సీ.ఐ అశోక్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సి.పి.ఐ(ఎం.ఎల్) బరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు



**నందికొట్కూరు ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు టౌన్ సి.ఐగా అశోక్ కుమార్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలో జనాభా పెరుగుతున్న రిత్యా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని,పాత బస్టాండు కే.జీ రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని,పట్టణంలో మందు బాబులు,రాత్రి సమయంలో తప్ప తాగి మద్యం మత్తులో గలాటాలు సృష్టి స్తున్నవారిపైన చట్టపరమైన చర్య తీసుకోవాలని,డ్రగ్స్ గంజాయి అమ్మే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని,బెల్ట్ షాపులను నియంత్రించాలని చట్టపరమైన అసాంఘిక,కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారి పైన నిఘా ఉంచాలని,ప్రైవేట్ ఫైనాన్స్ అధిక వడ్డీలు ఇచ్చి ప్రజలను ఇబ్బందిగా గురి చేస్తున్న వారి పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరడం జరిగింది.ఆలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదారులకు రాజకీయ నాయకులతో జోక్యం లేకుండా న్యాయం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు





**శ్రీశైలం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 45 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, న్యూఢిల్లీ నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును **www.srisailadevasthanam.org** లేదా **aptemples.ap.gov.in** ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

## సి.పి.ఐ(ఎం.ఎల్) బరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ కామ్రేడ్,ఆర్.శేష గిరి రావు(మాస్టర్)ప్రధమ వర్ధంతి సభ...!!

**నందికొట్కూరు, ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో స్థానిక కామ్రేడ్ వినోద్ మిశ్రా కార్యాలయంలో సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మొదటి వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ కామ్రేడ్,ఆర్.శేషగిరి రావు(మాస్టారు)చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో తన జీవితాన్ని అంకితం చేసి సిద్ధాంతాలకు కట్టుబడి నడిచిన నిజమైన కమ్యూనిస్టు నాయకుడు స్వార్ధ రహిత సేవ అచించలమైన నిబద్ధత ప్రజల పట్ల అపారమైన ఉద్యమ మార్గదర్శిగా నిలచిన కామ్రేడ్ స్వర్గీయ,ఆర్.శేషగిరి రావు(మాష్టారు)తను ఉపాధ్యాయ వృత్తి చేసుకుంటూ,తన జీవితాంతం కమ్యూనిస్ట్ పార్టీకి సేవ చేస్తూ,తన పనితనమే తనకు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన పరిస్థితి నెలకొన్నది.అంతే కాకుండా తన ఒక్కరితోనే కాదని తన కుటుంబం మొత్తం కమ్యూనిస్ట్ పార్టీకి అండగా ఉండి,కమ్యూనిస్ట్ పార్టీతో మమేకమై సేవలందిస్తూ ముందుకు సాగుతున్నారు.అలాంటి తరుణంలో అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.ఆయన మృతి పార్టీకి తీరనిలోటు అని ఆయన



అన్నారు.ఒక మంచి నాయకుడును కోల్పోవడం చాలా బాదాకరం అన్నారు.కామ్రేడ్ స్వర్గీయ ఆర్.శేషగిరి రావు(మాష్టారు)లాంగ్ లీవ్...!!జోహార్ కామ్రేడ్ ఆర్.శేషగిరి రావు(మాస్టర్)ఆశయాలను సాధిస్తాం....!!సాధిస్తాం...!!అని నినాదాలు చేశారు.అనంతరం పార్టీ సభ్యులందరూ నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా నాయకురాలు ఎస్.బి.బి,ముర్తుజాబి,పి.మణికుమారి బి.లక్ష్మీదేవి,జిల్లా నాయకులు టీ.నర్సింలు వేల్పుల.ఏసన్న లింగాల.శ్రీనివాసులు,శివకుమార్,శ్రీరాములు,సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు షాదిఖాన ప్రారంభంలో జాప్యం బివైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్,దారా.సుదీర్ ఆగ్రహం....!!



**నందికొట్కూరు, ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరులో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో రూ1.50 కోట్లతో పూర్తి చేసిన షాదిఖాన నూతన భవనాన్ని వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్,దారా.సుదీర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాది ఖాన నిర్మాణాన్నికి 1998 సంవత్సరంలో టీ.డీ.పీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి స్పీకర్ ఫరూక్ శిలాఫలకం వేసి గాలికి వదిలేసారు.మరో సారి 2014 సంవత్సరలో రెండో శిలాఫలకం కాంగ్రెస్ ప్రభుత్వంలో వేసి వదిలేసారు అన్నారు.2019 సంవత్సరంలో మా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక కోటి యాభై లక్షలతో షాదిఖాన పూర్తి చేసి చూపించారు.అయితే పూర్తి చేసిన షాదిఖానను కూడా ప్రారంభించకుండా ఇక్కడ ఉన్న ఎంపీ,ఎమ్మెల్యే ఏమి చేస్తున్నారు అన్నారు.ముస్లిం మైనారిటీలకు పేద ప్రజలకు అందుబాటులో ఉన్న నూతన భవనాన్ని షాదిఖాన ప్రారభించాలన్నారు డాక్టర్,దారా.సుదీర్,కోటి యాభై లక్షలతో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో పూర్తి చేసిన షాదిఖాన నూతన భవనాన్ని ప్రారంభించాలి అన్నారు.1998సంవత్సరంలో పునాది వేసి అప్పటి టీ.డీ.పీ ప్రభుత్వం స్పీకర్ ఫరూక్ శిలాఫలకం వేశారు.మళ్ళీ రెండో సారి 2014 సంవత్సరంలో శిలాఫలకం వేశారు.ఇలా శిలాఫలకలకే పరిమితమైన షాదిఖానను 2019 సంవత్సరంలో వైఎస్.జగన్మోహన్ రెడ్డి సీ.ఎం అయ్యాక ముస్లిం మైనారిటీల అండగా షాదిఖాన నిర్మాణం చేపెట్టాలని అప్పటి సీ.ఎం జగన్మోహన్ రెడ్డికి దృష్టికి బైరెడ్డి.సిద్దార్థ రెడ్డి తీసుకపోయిన వెంటనే కోటి యాభై లక్షల రూపాయల మంజూరు చేశారు.షాదిఖానకు నూతన నిర్మాణానికి బిల్లు మంజూరైన వెంటనే నూతన నిర్మాణాని పూర్తి చేశారని వైఎస్ఆర్సీపీ సమన్వయ కర్త డాక్టర్,సుధీర్.దారా తెలిపారు.ముస్లిం మైనారిటీల పేద ప్రజలకు అండగా అందరికి అందుబాటులో ఉండే విదంగా షాదిఖాన నిర్మాణం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చెప్పట్టిందని అన్నారు.అన్ని పనులు పూర్తిగా ఉన్న షాదిఖాన నూతన భావనాన్ని ఇక్కడ ఉన్న ఎం.పీ,ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదు...?కమిటీల పేరుతో షాదిఖాన భవనాన్ని ప్రారంభించకుండ ముస్లిం మైనారిటీలకు టీ.డీ.పీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.ఇప్పటికైన ఇక్కడ ఉన్న ఎం.పీ,ఎమ్మెల్యే స్పందించి షాదిఖాన ను ప్రారంభించలని లేని పక్షంలో మైనారిటీలకు అండగా ఉంటూ పోరాటం చేస్తామని వైఎస్ఆర్సిపి నందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్ దార.సుధీర్ హెచ్చరించారు.రాజకీయలకు అతీతంగా షాది ఖానను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వై.సీ.పీ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పై దుష్ప్రచారం మానుకో వాలి

పత్తికొండ అంగన్వాడి వర్కర్స్ అండ్ హె ల్పర్స్ యూనియన్ .

ఇలాగే అసత్య ప్రచారాలు చేస్తే ఆందోళ న బాటపడతాం.





**పత్తికొండ ఏప్రిల్ 29 అఖండ భూమి న్యూస్:**క్షేత్రస్థాయిలో బాలింతలకు, గ ర్భవతులకు,చిన్నారులకు నిరంతరం సేవలు అందిస్తున్న అంగన్వాడీలపై,హె ల్పర్లపై బిజెపి పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని పత్తికొండ అంగన్వాడి మరియు హెల్పర్స్ యూని యన్ నాయకురాలులక్ష్మీ,అంజనమ్మ తదితరులు హితవు పలికారు.బుధవా రం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపి ఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి సిఐటియు అధ్యక్షులు గోపాల్ ఆధ్వ ర్యంలో అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ తవారం రోజుల నుండి పత్తికొండ లోని బిజెపి నాయకులు అంగన్వాడీలపై కక్ష కట్టి ఎలాంటి పనులు చేయడం లేదం టూ అసత్య ఆరోపణలు చేస్తూ ఆర్డిఓ కు, తాసిల్దార్ కు అదే పనిగా వినతి ప త్రాలు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. వా స్తవానికి అంగన్వాడీలకు సరిపడా జీతా లు లేవని,అంగన్వాడీల్లో మౌలిక వస తులు లేవని,ఎన్నోసార్లు ప్రభుత్వం దృ ష్టికి తీసుకువెళ్లిన సమస్యలు పరిష్కా రం కావడం లేదన్నారు.అరకొర జీతాల తో సెంటర్ లు నెట్టుకొస్తున్న తమకు సంఘీభావం తెలపకపోగా అధికార పా ర్టీలో ఉన్న నాయకులే మాపై ఇలా అస త్య ప్రచారాలు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు.చేతనైతే తమకు ప్ర భుత్వం ద్వారా అందవలసిన కనీస వే తన చట్టం అమలు,మరియు మాడి మాండ్లు పై పోరాటం చేయాలన్నారు. భవిష్యత్తులో ఇలా అసత్య తప్పుడు దుష్ప్రచార ఆరోపణలు చేస్తే అంగన్వా డీలు మూకుమ్మడిగా రోడ్డుపైకి వచ్చి పె ద్ద ఎత్తున ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఇప్పటికే సె ల్ఫోన్లో,లాప్టాప్ లలో పనిచేయలేక పని భారం ఎక్కువ నానా అవస్థలు ఎదు ర్కొంటున్నామన్నారు. మా పైన పర్యవే క్షించడానికి ప్రభుత్వం అధికారులను ని యమించారని మేము తప్పు చేస్తే అం దుకు బాధ్యులుగా వారు తీసుకునే చ ర్యలకు లోబడి ఉంటామన్నారు. అంతే కానీ ఏవో కొన్ని కారణాలతో చిరు ఉద్యో గులు అయిన మమ్మల్ని వేధించడం త గదన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వా డి మరియు హెల్పర్ల నాయకురాలు ర మణమ్మ, షాజహాన్,జ్యోతి,మునెమ్మ, కృపమ్మ,సోమేశ్వరి,పద్మ,రామలక్ష్మి త దితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 30- 04 - 2026

# టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్

**జగ్గంపేట: ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 2029 ఎన్నికల లక్ష్యంగా పార్టీ కమిటీలను పునర్వ్యవస్థీకరించారు. ఈసారి పొలిట్‌బ్యూరోలో అనూహ్య మార్పులు చేశారు. సీనియర్లకు సముచిత గౌరవం ఇస్తూనే, పనితీరు-విధేయత ఆధారంగా పదవులు కేటాయించారు. ఈ నేపథ్యంలో సీనియర్ నేత, జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూకు పొలిట్‌బ్యూరోలో చోటు దక్కింది. ఆయన ఈరోజు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. జ్యోతుల నెహ్రూ కు శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్

**జ్యోతుల నెహ్రూ ప్రొఫైల్:**

1994, 1999లో జగ్గంపేట నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపు
2012లో వైసీపీలో చేరి,
2014లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపు
2016లో తిరిగి టీడీపీలోకి వచ్చారు.






2024 ఎన్నికల్లో జగ్గంపేట నుంచి టీడీపీ తరపున గెలుపొందారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, పార్టీ సీనియర్ నేత, జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు ఈరోజు పార్టీ అత్యున్నత విధాన నిర్ణయ కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. 1985లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన శ్రీ నెహ్రూ గారు, నాలుగు సార్లు జగ్గంపేట ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, సుదీర్ఘ రాజకీయ అనుభవం, క్షేత్రస్థాయిలో పట్టును గుర్తించి పొలిట్‌బ్యూరోలో చోటు కల్పించడం జరిగింది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఏర్పాటు చేసిన టీమ్‌లో జ్యోతుల నెహ్రూ గారికి కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ విధానాల రూపకల్పనలో, రాబోయే ఎన్నికల వ్యూహంలో ఆయన సేవలు పార్టీకి ఎంతగానో ఉపయోగపడతాయని అధిష్టానం విశ్వసిస్తోంది.

## అమెరికా పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్యే సత్యప్రభకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

--ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,పర్వత సురేష్,అంబటి బుజ్జి,వెలుగుల నాని



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా కాకినాడ జిల్లా ఎంపీపీ సమాఖ్య సంఘ అధ్యక్షులు,ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,యువ నాయకులు అంబటి బుజ్జి,దలే నవీన్,అంబటి రాంబాబు,బొల్లు మనోజ్ తదితరుల శుభాకాంక్షలు తెలియచేశారు.అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా భాగంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## నాదెండ్ల మనోహర్‌కు ఉద్దండపురం జనసేన నేత వెలంకాయల శ్రీను పరామర్శ



**నక్కపల్లి,ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి,జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను ఉద్దండపురం జనసేన యువ నాయకులు వెలంకాయల శ్రీను పరామర్శించారు.హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి భాస్కరరావు సేవలను స్మరించికొన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో ఆయన లేని లోటు తీరనదని అభిప్రాయపడ్డారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.పాయకరావుపేట నియోజకవర్గ జనసేన తరపున సంతాపం తెలిపారు

## చెరుకుపల్లిలో ముగిసిన రెండు రోజుల 'స్వచ్ఛ భారత్' మండల స్థాయి శిక్షణ




**చెరుకుపల్లి, ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో, ాూూ×=భూ= సహకారంతో చెరుకుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల (ఏప్రిల్ 28-29) వాదీవీ(+) ×ఎనూం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో మండల పరిధిలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇంటింటి మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగం, గ్రామీణ పారిశుధ్యం, ప్రజల్లో ప్రవర్తనా మార్పులు మరియు ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. 'స్వచ్ఛ గ్రామం -- ఆరోగ్యకర జీవనం' లక్ష్యంగా సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని అధికారులు సూచించారు.

## శ్రీ మత్స్య మాడుగులమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ



**జి.మాడుగుల. ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** మండల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ మత్స్య మాడుగులమ్మ జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఉత్సవ కమిటీ బుధవారం ఘనంగా ఆవిష్కరించింది. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎం. వెంకట గంగరాజు, అధ్యక్షుడు ఎం. రామరాజు, ప్రధాన కార్యదర్శి గసాడి రెడ్డిబాబు మరియు కమిటీ సభ్యులు కలిసి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మే 3 నుంచి 5వ తేదీ వరకు అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా స్థానిక రామాలయం సమీపంలో ప్రత్యేక శతకం పట్టు కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అమ్మవారి ఆలయాన్ని ఆకర్షణీయంగా అలంకరిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు మాస్టర్, మాజీ సర్పంచ్ హనుమంతరావు, మీడియా ప్రతినిధులు అరుణ్, అమీర్, సభ్యులు గణేష్, చంద్రమౌళి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి పాసవిక హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం-సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరినాథ్...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** చిత్తూరు జిల్లాలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి పాసవిక హత్యను సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ తెలియజేశారు.ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న పత్రికా విలేకరులకు ఎన్డీఏ పాలనలోరక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో దిగజారుతున్న శాంతి భద్రతలకు ఇది చెంపపెట్టు లాంటిదని డి.హరినాథ్ విమర్శించారు.రాజకీయాల్లో నైతిక విలువలు దిగజారుతున్నాయని విమర్శలు తట్టుకోలేక హత్యలకు దిగజారటం అత్యంత హేయమైన చర్యగా డి.హరినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.నిజాలను నిర్భయంగా ఏ విలేకరి వ్యక్తం చేసినా వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని పత్రికా యాజమాన్యాలు,అధికార-ప్రతిపక్ష పార్టీలకు భాకాలుగా మారటంతో నిజాయితీ పరులైన విలేకరులు బలి అవుతున్నారు.సోషల్ మీడియా విమర్శలు,వ్యంగ్య కార్టూన్లు వేసేవార్ని సైతం టార్గెట్గా కేసులు పెడుతూ దాడులు చేస్తున్నారని ఇది బావ ప్రకటన స్వేచ్ఛని హరించడం కాదా...?అని డి.హరినాథ్ ప్రశ్నించారు.ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని విలేకరుల పరిరక్షణకై సమగ్ర చట్టం రూపొందించాలని డి.హరినాథ్ డిమాండ్ చేశారు.

## చిలకలూరిపేట రూరల్ పరిధిలో పేకాట రాయుళ్ల అరెస్ట్: రూ. 5,200 నగదు స్వాధీనం





**చిలకలూరిపేట ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా చిలకలూరిపేట రూరల్ ఎస్సై జి. అనిల్ కుమార్ తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన దాడులలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే ముందుగా పసుమర్రు గ్రామ గొర్రెల మండి రోడ్డులో కోత ముక్క పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 5 గురిని అరెస్టు చేసి వారి వద్దనుండి రూ. 2,200/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనంచేసుకున్నారు,అదేవిధంగా మానుకొండవారిపాలెం గ్రామ శివారులోని పొలాల్లో పేకాట ఆడుతున్న మరో ముఠాను పోలీసులు పట్టుకున్నారు. అరెస్టయిన వారు 6 గురుస్వాధీనం చేసుకున్నవి: రూ. 3,000/- నగదు మరియు 52 పేక ముక్కలు. ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.?ఈ సందర్భంగా ఎస్సై జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని స్పష్టం చేశారు. "చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట, లేదా ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. గ్రామాల పరిధిలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు,పండుగలు లేదా సాధారణ రోజుల్లో కూడా పొలాల్లో, శివారు ప్రాంతాల్లో ఇటువంటి జూద క్రీడలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని పోలీసులు వెల్లడించారు

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

నూతన సీఐ ఎస్.లక్ష్మణరావు




**జి.మాడుగుల. ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేస్తానని జి.మాడుగుల పోలీస్ సర్కిల్ నూతన సీఐ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. బుధవారం ఆయన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.మాడుగుల పోలీస్ సర్కిల్ పరిధిలోని పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల మండలాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేసి ప్రజలతో మమేకమవుతామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు సమర్థవంతంగా కొనసాగుతాయని ఆయన అన్నారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణరావుకు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీనివాసరావు బదిలీపై వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసు కురావాలి

వి.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహా న్ రెడ్డిని హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి..పి. రామచంద్రయ్య






**పత్తికొండ ఏప్రిల్ 29 అఖండ భూమి న్యూస్:** జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చ ట్టం తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డి మాండ్ చేశారు. చిత్తూరు జిల్లా వి. కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని దారుణ హత్యను నిరసిస్తూ బుధవారం పత్తికొండలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వ ర్యంలో నాలుగు స్తంభాల మండపం ద గ్గర నియోజకవర్గ గౌరవ సలహాదారు లు ఎం.నాగరాజు అధ్యక్షతన ధర్నా కా ర్యక్రమం నిర్వహించడం జరిగింది.ధర్నా కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు పి.రామచంద్రయ్య, ఏపీయూ డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, నియోజకవర్గ అధ్యక్షులు సాలురంగడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్ఫాన్, గౌర వ అధ్యక్షులు రంగన్న, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి,లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనందాచారి, బి జెపి మండల అధ్యక్షులు కరణం నరేష్ లు హాజరై ఈ సందర్భంగా పి.రామచం ద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్ర జలకు మధ్య వారధిగా ఉంటూ నిజాల ను నిర్భయంగా రాస్తూ సమాజంలో నా లుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై హ త్యలు,దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.జర్నలిస్టులకు ప్రత్యేక రక్ష ణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చే శారు. చిత్తూరు జిల్లా వి.కోట ఆంధ్రజ్యో తి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని హత్య చే సిన నిందితులతోపాటు,హత్య వెనకాల ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు.అనంతరం ఆర్డీవో కా ర్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఈ రమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ స భ్యులు డి.రాజా సాహెబ్, మండల కా ర్యదర్శి యు.కారుమంచి,పట్టణ కార్య దర్శి రామాంజనేయులు,జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న,నెట్టికంటయ్య, ఏపీయూడబ్ల్యూజే నాయకులు,సిపిఐ, సిపిఎం ప్రజా సంఘాల నాయకులు త దితరులు పాల్గొన్నారు.

## దేవర ఉత్సవాలకు హాజరైన.ఎమ్మెల్యే కేఈ.శ్యాం కుమార్

వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేఈ.శ్యాం కుమార్







**పత్తికొండ ఏప్రిల్ 29 అఖండ భూమి న్యూస్** :పత్తికొండ నియోజకవర్గ శాస నసభ సభ్యులు కేఈ. శ్యామ్ కుమార్ ఉప్పర్ల పల్లెలో ఘనంగా నిర్వహించిన ఊరు దేవర కార్యక్రమంలో పాల్గొని అ మ్మవారికి భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్ర త్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా అమ్మవారిని మనస్ఫూర్తిగా వే డుకుంటూ,పత్తికొండ నియోజకవర్గ ప్ర జలందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషా లతో,ఆరోగ్యంగా,ఆయురారోగ్యాలతో ఉండాలని,పంటలు పండాలని, గ్రామా లు అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలనిఎమ్మెల్యే కేఈ.ఆకాంక్షించారు అనంతరం నియోజకవర్గంలో జరిగిన ప లు వివాహ కార్యక్రమాలకు హాజరై నూ తన దంపతులను ఆశీర్వదించారు లక్ష్మ న్న (జూనియర్ అసిస్టెంట్,ాూూణజ ా) చింతకాయల గణేష్ వారి కుటుంబ వివాహం.వన్నూరప్ప (రాతన కొత్తూరు) వారి కుటుంబ వివాహం.పెద్దహుల్తి వీరే ష్ (హోసూర్) వారి కుటుంబ వివాహం నరేంద్రనాథ్ చౌదరి (రవి ఆగ్రో ఎంటర్ప్రై జెస్) వారి కుటుంబ వివాహం.వెంకట ప్ప గౌడ్ (లైన్ ఇన్స్పెక్టర్, ాూూణజూ) వారి కుటుంబ వివాహం ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే ప్రజలతో ఆప్యాయంగా ముచ్చ టిస్తూ, ప్రతి కుటుంబానికి శుభాకాంక్ష లు తెలియజేశారు.

## ప్రభుత్వ నియమించిన యాప్లతో ఉపాధి శ్రామికులకు తప్పని తిప్పలు-వ్యాకాస జిల్లా నాయకులు ఎం.కర్ణ.....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని,జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.కర్ణ ఉపాధి పని చేస్తున్న శ్రామికుల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడుగగా ఉపాధి శ్రామికులు మాట్లాడుతూ ఉదయం తెల్లవారక ముందే పని ప్రదేశానికి వెళ్లిన పేస్ యాప్లో తీసుకోవడం లేదని ఫోటో తీసిన తర్వాత అప్లోడ్ కావడం లేదని ఈ యాప్లతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పని చేసిన నెలలు గడిచినప్పటికీ బిల్లులు రాలేదని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ మాట్లాడుతూ ఈ సమస్యలకల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులను వెంటనే బందు చేస్తే ప్రజలు పేదలు తిరుగుబాటు చేస్తారనీ గ్రహించి ఉపాధి శ్రామికులను పనులకు దూరం చేయడానికి ఈ యాపులతో ఆంక్షలు పెట్టుతుందని తెలిపారు.వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి శ్రామికులకు పెట్టిన యాప్ లను సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని ఉపాధి పని దినాలు 200 రోజులు పెంచాలని పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం 700 ఇవ్వాలని జాబ్ కార్డు లేని వారికి జాబు కార్డులు ఇవ్వాలని పనిముట్లు ఇవ్వాలని పనుల దగ్గర వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు,సూరి,శ్రీను,నాగరాజు గుండి.రాముడు నాయుడు,జయలక్ష్మి,సహదేవుడు,పుల్లయ్య ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

## శ్రీశైలంచెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం

శ్రీశైల దేవస్థానం ప్రతీ నెలలో ఒకరోజున చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శ దర్శనం





**శ్రీశైలం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత డిసెంబరు నెలలో, ఒకరోజు గా ముక్కోటి ఏకాదశి రోజున ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు. చెంచు గిరిజనులు ఈ రోజు స్వామివార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అదేవిధంగా దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రజాసంబంధాల అధికారి, సంబంధిత సిబ్బంది ఆహ్వానం పలికారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది.

## కేంద్ర పథకాలు ప్రతి గడపకూ చేరాలి: బీజేపీ జిల్లా కార్యదర్శి పిన్ని సాంబశివరావు



**రేపల్లె ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** ( సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్, అఖండ భూమి న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికీ అందాలని, ఆ దిశగా కార్యకర్తలు చొరవ చూపాలని బీజేపీ జిల్లా కార్యదర్శి పిన్ని సాంబశివరావు కోరారు. బుధవారం రేపల్లెలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు అవుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ప్రజలు ఈ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి కేంద్ర పథకాల ప్రయోజనం చేకూరేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందికొట్కూరు పట్టణంలో ఘనంగా నల్లమల్ల వారి వివాహ వేడుక....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో చామండి ఫంక్షన్ హాల్ నందు నల్లమల్ల వారి పెళ్లి సందడి ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుక నల్లమల.మరియమ్మ,డాక్టర్,నల్లమల.ఎర్రన్న దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధువు సుదీప్తి,వరుడు వినీత్ కుమార్,వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎక్కలదేవి.చంద్రమౌళి మరియు పారిశ్రామికవేత్త,తమ్మడపల్లె.విక్టర్,ప్రొఫెసర్.నాగరాజు,ఎం.పి.పి,పి.స్వర్ణమ్మ,పి.వి రావు మాల మహానాడు తాలూకా కమిటీ అధ్యక్షుడు డాక్టర్,డి.వెంకటేష్,నందికొట్కూరు సీనియర్ మాల మహానాడు నాయకులు డాక్టర్,డి.రాజు,ఎల్లయ్య,నాగరాజు,మల్లయ్య,అరే.రాజు,మధు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా అరుణాచల క్షేత్రాన్ని దర్శించుకున్న సామాజిక సేవకుడు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు..!!

కుటుంబ సమేతంగా గిరిప్రదక్షిణ పూర్తి చేసిన నాయుడు...!!

లోక కళ్యాణం కోసం ప్రత్యేక పూజలు...!!



**నందికొట్కూరు, ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర పుణ్యక్షేత్రమైన అరుణాచలం (తిరువణ్ణామలై)ను దర్శించుకున్నారు.బుధవారం ఉదయం ఆయన తన కుటుంబంతో కలిసి14 కిలోమీటర్ల మేర సాగే పవిత్ర గిరిప్రదక్షిణ (గిరివలం)ను అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.గిరి ప్రదక్షిణ అనంతరం అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకుని,ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణాచల క్షేత్ర సందర్శన తనకు మరియు తన కుటుంబానికి మరువలేని ఆధ్యాత్మిక అనుభూతిని మిగిల్చిందని తెలిపారు.అరుణాచలం గిరి ప్రదక్షిణ చేయడం అనేది మానసిక ప్రశాంతతను,జీవన సార్థకతను అందించే మహత్తర ఆధ్యాత్మిక ప్రక్రియ.ఈ పుణ్యక్షేత్రంలో అడుగుపెట్టగానే కలిగే ఆ శాంతి వర్ణనాతీతం.ఈ సందర్భంగా గుజ్జుల.గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ కుటుంబ సమేతంగా ఇలాంటి ఆధ్యాత్మిక యాత్రలు చేయడం వల్ల కుటుంబ బంధాలు బలపడటమే కాకుండా,సమాజంలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.గిరి ప్రదక్షిణ మార్గంలో ఉన్న వివిధ లింగాలను దర్శించుకుంటూ,తోటి భక్తులతో కలిసి ఆధ్యాత్మిక విషయాలను పంచుకున్నారు.ఈ యాత్రలో గుజ్జుల.గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో స్వచ్ఛ పదం కార్యక్రమం




**నాతవరం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నాతవరంలో బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు ప్రతి బుధవారం నిర్వహించాల్సిన ఈ కార్యక్రమంలో భాగంగా నాతవరం గ్రామం నుంచి ఏకే.అగ్రహారం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రహదారిని ఇరువైపులా పూర్తిగా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వైడిపేట, వలసంపేట, డి.ఎర్రవరం, గుమ్మడికొండ, మాధవనగరం, చమ్మచింత గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 30 మంది క్లాత్ మిత్రులు పాల్గొని శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా రహదారి పక్కన చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని, గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల్లో పరిశు భ్రతపై చైతన్యం కలిగించేందుకు గ్రామంలో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కే.మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శి బి. చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, గ్రామ టిడిపి అధ్యక్షుడు పైల సూరిబాబు, మాజీ మండల యువ అధ్యక్షుడు శెట్టి లోవ, టిడిపి నాయకులు సామర్ల అప్పారావు, శెట్టి సత్యనారాయణ, శెట్టి గోపి,పినిరెడ్డి పండు పినిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేశ్ పసుపు దళం గర్వించే తిరుగులేని సైనికుడు : ప్రత్తిపాటి

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనకు అప్పగించిన బాధ్యతలకు నూటికి వెయ్యి శాతం న్యాయం చేయగల సమర్థుడు లోకేశ్

ఆయన నాయకత్వంలో టీడీపీ నూతన విజయాలతో, కొత్త రాజకీయ చరిత్రను లిఖిస్తుంది

అవకాశవాదులు, అవినీతిపరులు, హత్యా రాజకీయ నాయకులు స్వశక్తితో ఎదిగిన లోకేశ్ నాయకత్వ లక్షణాలను చూసి నిజంగా సిగ్గుపడాలి...

నూతన నాయకుడు, నవయువ సారథి నారా లోకేశ్ కు హృదయపూర్వక అభినందనలు

లోకేశ్ నాయకత్వంలో కొత్త బాధ్యతల నిర్వహణతో పార్టీ నూతన ప్రస్థానంలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉంది : ప్రత్తిపాటి






**చిలకలూరిపేట ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):**“ తెలుగువారి ఆత్మగౌరవం, ఆవేశం, ఆలోచన నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అటువంటి పార్టీకి నేడు మూడోతరం నాయకత్వంలో రాజకీయ ప్రస్థానం కొనసాగించడం....దేశ రాజకీయ చరిత్రలో ఒక సువర్ణాధ్యయనానికి నాంది పలికిందనే చెప్పాలి. నారా లోకేశ్.. ఇది కేవలం పేరు కాదు.. రాష్ట్ర రాజకీయాల్లో వినూత్న పాలనా సంస్కరణలకు బీజం వేసిన స్ఫూర్తి. ప్రజా సంక్షేమానికి సరికొత్త భాష్యం చెప్పిన తెలుగుదేశం కీర్తి. నారా లోకేశ్ కేవలం నాయకుడే కాదు.. ప్రజల మనసులు గెలిచిన పోరాట యోధుడు, పార్టీ సైన్యం గర్వించే పసుపు సైనికుడు. తాత స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో.. తండ్రి చంద్రబాబునాయుడి దూరదృష్టితో నవనాయకుడు లోకేశ్ యువశక్తి కలవడంతో తెలుగుదేశం పార్టీకి ఒక కొత్త యుగం ప్రారంభమైందనే చెప్పాలి. లోకేశ్ నాయకత్వం కేవలం పార్టీకే కాదు.. ప్రజల భవిష్యత్తుకు, రాష్ట్ర ప్రగతికి సరికొత్త వెలుగుమార్గం కానుంది. లోకేశ్ రాజకీయ ఆరంగేట్రమే సంచలనం.. ప్రజలకోసం.. వారికి ఉజ్వల భవిష్యత్ అందించాలన్న గొప్ప సదాశయంతోనే ఆయన తెలుగుదేశం కుటుంబంలోకి ప్రవేశించారు. స్వర్గీయ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబుల వారసత్వస్ఫూర్తితో పాటు.. గొప్ప రాజకీయ నాయకత్వ లక్షణాలు ఇప్పుడు లోకేశ్ లో ప్రతిబింబిస్తున్నాయి. ఆ లక్షణాలే ఆయనకు నేడు పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగించాయి. తెలుగుదేశం కొత్త శకం ఆరంభానికి, కొత్త తరానికి లోకేశ్ వారధిగా నిలుస్తారు అనడం ఎంతమాత్రం అతిశయోక్తికాదు. పార్టీలో, ప్రభుత్వంలో తనకు అప్పగించిన బాధ్యతల్ని త్రికరణ శుద్ధిగా నెరవేర్చిన ఘనత లోకేశ్ ది. రాజకీయ వారసులమని చెప్పుకునే ఎందరో అవకాశవాదులు, అవినీతిపరులు, హత్యా రాజకీయ నాయకులు లోకేశ్ స్వశక్తిని, నాయకత్వ లక్షణాలను చూసి నిజంగా సిగ్గుపడాలి. కష్టసుఖాల్లో కార్యకర్తలకు చేదోడుగా నిలవడంలో లోకేశ్ చూపిన పనితీరు.. ఆలోచనా విధానం ఆయన్ని తమ భావి నాయకుడిగా నిలబెట్టింది. తాను చేపట్టిన నూతన బాధ్యతలకు లోకేశ్ నూటికి వెయ్యిశాతం న్యాయం చేస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. పసుపు సైన్యాన్ని పౌరుషంతో ముందుకు నడిపించే లోకేశ్ నవయువ సారథ్యం.. పార్టీని, రాష్ట్రాన్ని కొత్త విజయతీరాలకు, సరికొత్త గమ్యస్థానాలకు చేర్చబోతోంది అని చెప్పడానికి గర్విస్తున్నాను. పార్టీ అప్పగించిన నూతన బాధ్యతల్ని లోకేశ్ నాయకత్వంలో చేపట్టడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ సందర్భంగా పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు నడిపించడంపై, లీడర్లు కేడర్ సమన్వయం.. కూటమిపార్టీల శ్రేణులతో కలిసి నడవడంపై ఆయన పలు సూచనలు, సలహాలు అందచేశారు.” అని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## గొలుగొండలో భారీగా గంజాయి పట్టివేత: అంతర్ జిల్లా ముఠా అరెస్ట్

-కాకినాడకు తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు



**గొలుగొండ ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అంతర్ జిల్లా ముఠాను పోలీసులు బుధవారం చాకచక్యంగా పట్టుకున్నారు. ఏ.ఎల్. పురం గ్రామం సమీపంలోని సాయిబాబా గుడి వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ భారీ గంజాయి రవాణా గుట్టు రట్టయింది. రంపుల ఘాట్ రోడ్డు మీదుగా కాకినాడకు గంజాయిని తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు ముందుగానే అప్రమత్తమయ్యారు.

### 50 కిలోల గంజాయి, వాహనాలు స్వాధీనం

ఈ తనిఖీల్లో ఐదుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు కాకినాడకు చెందిన బొడ్డపాటి తేజ కిరణ్, లంకే చందు, బక్కుల సింహాద్రి, గరికిన అరవింద్ మరియు కేసవరపు వీర వెంకట సత్య విగ్నేష్‌లుగా గుర్తించారు. నిందితుల వద్ద నుంచి 50 కిలోల గంజాయితో పాటు, రవాణాకు ఉపయోగించిన ఒక కారు మరియు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో రూరల్ సీఐ రేవతమ్మ, ఏ.ఎల్. పురం ఎస్ఐ రిషికెశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న స్థానిక పోలీసుల పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## పిన్నెల్లిలో వైభవంగా అంకమ్మ తల్లి నూతన దేవాలయం ప్రతిష్ట



**మాచవరం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో సుమారు కోటి రూపాయలతో నిర్మాణం చేపట్టిన అంకమ్మ తల్లి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పిన్నెల్లి గ్రామ పెద్దలు మరియు దాతల సహకారంతో ఈ దేవాలయాన్ని నిర్మాణం చేపట్టారు ఈ సందర్భంగా గర్భాలయంలో అంకమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం అలాగే ఆలయ ప్రాంగణంలో పోతురాజు స్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ప్రాంగణంలో వేలాదిమందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత రెండు రోజులుగా దేవస్థానం ఆవరణలో యాగశాల ఏర్పాటు చేసి హోమ గుండాలు కలిసి పూజలు దంపతు ల సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్నెల్లి గ్రామంలో తిరునాళ్ల వాతావరణం కనిపించింది. ప్రతిష్టా మహోత్సవ సందర్భంగా ప్రతి ఇంటికి వచ్చిన ఆడపడుచుకు పసుపు కుంకుమ గాజులు పూలు సారె అందజేశారు. ఆలయ కమిటీ భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలావీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## చీడిగుమ్మలలో మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ: జ్యూట్ బ్యాగుల తయారీపై అవగాహన

-మహిళా ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ప్రత్యేక సదస్సు




**గొలుగొండ ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సంకల్పంతో స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు. నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో స్థానిక సామాజిక భవనంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో, ముఖ్యంగా జ్యూట్ బ్యాగుల తయారీలో మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. ఈ శిక్షణ తరగతులపై మహిళలకు అవగాహన కల్పించేందుకు అనకాపల్లి నుండి బ్యాంక్ అధికారులు ప్రత్యేకంగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల ఏపీఎం కరుణానిధి, గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ కామిరెడ్డి గోవింద్, సీసీ మణికుమార్, వీవోఏ సోంబాబు తదితరులు మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎలా ఎదగవచ్చో వివరించారు. ప్రభుత్వ, బ్యాంకింగ్ రంగం నుంచి అందుతున్న రాయితీలు, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సదస్సులో దాదాపు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీఓ రామకృష్ణ పై కేసు నమోదు చేయాలి.

పాత్రికేయులు.



**తుగ్గలి, ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతిని వెలుగులోకి తీసుకువస్తున్న పాత్రికేయులను లక్ష్యంగా చేసుకుని చేసిన ఘోరమైన వ్యాఖ్యలు తుగ్గలి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై నేరుగా హింసకు ప్రేరేపించేలా మాట్లాడటం కలవరపెట్టే అంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే... ఇటీవల వీ.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, తుగ్గలి మండలంలోని పాత్రికేయులను ట్రాక్టర్‌తో ఢీకొట్టి, గడ్డపారలతో దాడి చేసి హత్య చేయాలని ఏపీవో రామకృష్ణ తమ సిబ్బందితో మాట్లాడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతో పాత్రికేయ వర్గాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఏపీడబ్ల్యూజే మండలానికి చెందిన పాత్రికేయులు బుధవారం తుగ్గలి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్సై నరేష్‌కు ఫిర్యాదు చేశారు. నాగేంద్ర, విజయ్, ఇమాములు, మురళీధర్ రెడ్డి, భార్గవ్, శేఖర్, మాసిపోగు రాజు, హనుమంతు తదితరులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏపీవో రామకృష్ణపై భారతీయ దండన చట్టం ప్రకారం హత్యకు ప్రేరేపణ, బెదిరింపుల కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ ఘటనను తేలికగా తీసుకుంటే భవిష్యత్తులో పాత్రికేయుల భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. “మా మీద ఎలాంటి దాడి జరిగినా దానికి పూర్తి బాధ్యత ఏపీవో రామకృష్ణదే” అని స్పష్టం చేస్తూ, మండలంలోని అన్ని పాత్రికేయులకు తక్షణ భద్రత కల్పించాలని పోలీసులను కోరారు. అవసరమైతే ఈ విషయాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తామని కూడా హెచ్చరించారు. పోలీసుల స్పందన. ఫిర్యాదును స్వీకరించిన ఎస్సై నరేష్, ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## మట్టపల్లి ఆర్యవైశ్య సత్రం అధ్యక్ష మరియు కార్యదర్శుల పదవులకు నామినేషన్లు



**మాచవరం ఏప్రిల్ 29 అఖండ భూమి న్యూస్:** మట్టపల్లి క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో కొలువై ఉన్న ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం యొక్క అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు సహాయ కార్యదర్శుల పదవులకు బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సంవత్సరం ఆర్యవైశ్య సత్రం అధ్యక్ష పదవి తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వగా కార్యదర్శిలు సహాయ కార్యదర్శులు ఆంధ్రాలోని పలనాడు జిల్లాకు కేటాయించారు అందులో భాగంగా మాచవరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చిట్టిప్రోలు ఆంజనేయులు కార్యదర్శిగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఆర్యవైశ్య సత్రం కమిటీ అధ్యక్షులు మాసెట్టి బుజ్జి, పిడుగురాళ్ల మాచవరం ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

అఖండ భూమి

గురువారం 30- 04 - 2026

# చౌటుప్పల్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి...!

చౌటుప్పల్ మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్లుగా

పర్సం గంగారం, సందగళ్ల విజయ సతీష్, బాబా షరీఫ్, షేక్ నబిబి జానీ బాబా ఎన్నిక

చౌటుప్పల్ ను మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలి

అందరూ కలిసికట్టుగా టీం వర్క్ తో పనిచేస్తేనే ఇది సాధ్యం

వెనుకబడిన వార్డులకు ప్రాముఖ్యతనిచ్చి అభివృద్ధి చేసుకోవాలి









**ప్రతినిధి కురుపాటి గణేష్ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక సందర్భంగా హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,ఎన్నికల ప్రక్రియలో భాగంలో కోరం పదిమంది హాజరు కావలసి ఉండగా 12 మంది హాజరయ్యారు..కోఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొని కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన నలుగురు సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి...సభ్యుల ఎన్నికకు కోరంలో 50o1 సభ్యులు ఆమోదం తెలిపాల్సి ఉండగా ఎన్నికల నలుగురు సభ్యులకు కోరం మొత్తం మద్దతు తెలిపారు..అనంతరం కమిషనర్ గుప్త వెంకటరామిరెడ్డి కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పర్సన్ గంగారం, సందగళ్ల విజయ సతీష్, బాబా షరీఫ్, షేక్ నబిబి జానీ బాబా ల చేత ప్రమాణం చేయించారు..కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వాళ్లకి నియామక పత్రాలు అందజేసి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,అందరూ కలిసికట్టుగా పనిచేసి చౌటుప్పల్ మోడల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు..ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని అభివృద్ధి విషయంలో నాతో ఎప్పటికప్పుడు చర్చించవచ్చని,పూర్తిగా వెనుకబడిన వార్డులకు ప్రాముఖ్యతనిస్తూ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు...

## వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్‌లోని వంగ అనంత రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డిసిసి)అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు,ఉప్పు నాగయ్య కుమార్తె వివాహ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది..ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పున్న కైలాష్ నేత, వధూవరులకు పూలమాలలు వేసి, అక్షింతలు వేసి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పు నాగయ్య కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు..వివాహ వేడుకకు హాజరైన బంధుమిత్రులతో ఆయన సరదాగా గడిపారు..ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేతతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డి పేట్ మండలంలోని గొలిలింగాల గ్రామానికి చెందిన, ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నమ్మకస్తుడు, మదన్ మోహన్ యూత్ ఫోర్స్ సభ్యుడు సురేందర్ గౌడ్ వివాహ వేడుకకు ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ , వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట్ మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువ నాయకులు మరియు వివిధ హోదాలలో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** పద్మ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. 2027కు సంబంధించి గణతంత్ర దినోత్సవం రోజున ప్రకటించే అవార్డులకు ఈ ఏడాది జులై 31 లోగా పౌరులు దరఖాస్తులు, సిఫార్సులు పంపించొచ్చని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. దరఖాస్తులు, సిఫార్సులను రాష్ట్రీయ పురస్కార పోర్టల్ https://awards.gov.in మాత్రమే స్వీకరిస్తామని తెలిపింది.

## హయత్ నగర్ నారాయణ స్కూల్ లో 100% ఉత్తీర్ణత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ హయత్ నగర్ ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** నారాయణ హయత్ నగర్ స్కూల్లో 138 మంది విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది, బ్రాంచ్లో 589 మార్కులు అత్యధికంగా సాధించిన విద్యార్థిని బ్రీశీదా,అదేవిధంగా 580 మార్కులకు పైగా 6 మంది విద్యార్థినీ విద్యార్థులు 550 కి పైగా 41 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించడం జరిగింది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది, అదేవిధంగా యాజమాన్యం విద్యార్థి విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని బ్రీశీదా కి తల్లిదండ్రుల సమక్షంలో ప్రిన్సిపాల్ లావణ్య సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..కార్యక్రమంలో డీన్ శ్రీనివాస్, మంజుల మరియు 10వ తరగతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన సన్ షైన్ పాఠశాల...!













**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఈరోజు వెలువరించిన పదవ తరగతి ఫలితాలలో చండూర్ మున్సిపాలిటీకి చెందిన సన్ షైన్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది..చండూరు మండలంలో రెండవ,మూడవ,ఐదవ ర్యాంకు లతో పాటు 550 మార్కులకు పైగా 16 మంది విద్యార్థులు,మరియు 500 మార్కులకు పైగా 66 మంది విద్యార్థులు సాధించడం జరిగింది..పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడం ద్వారా పాఠశాల చరిత్రను తిరగ రాయడం జరిగింది..ఈ సందర్భంగా మండల ర్యాంకులను పొందిన సిహెచ్.శృత, సిహెచ్.హాసిని మరియు ఆర్.వైష్ణవి లను పాఠశాల యాజమాన్యం శాలువా మొమెంటోలతో ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న గారు అద్భుత ఫలితాల సాధించడం కొరకు సహకరించిన తల్లిదండ్రులకు,విద్యార్థిని విద్యార్థులకు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు..పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ మాట్లాడుతూ మార్కులతో పాటు క్రమశిక్షణకు మారుపేరు సన్ షైన్ హైస్కూలు అని అన్నారు..ఈ కార్యక్రమంలో రవికాంత్, రమేష్, కిరణ్, దేవేందర్,లతీఫ్ పాషా,రవి,నాగమణి,ప్రవీణ్ మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...







## నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ హైదరాబాద్ ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ ఓ ఆర్ ఆర్ ఆద్య కన్వెన్షన్ లో జరిగిన జెల్ల దత్తాత్రేయ వరలక్ష్మి కుమార్తె వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు..మన్సూరాబాద్ లో జరిగిన నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని కొండయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిసిసి పున్న కైలాష్ నేత..ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ అండ్ బి కొబ్బరి చెట్లు మాయం





**కాట్రేనికోన ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** అడిగేవాడు లేకపోతే అధికారులకు కూడా తెలియదు అన్నట్లు ప్రభుత్వానికి చెందిన కొబ్బరి చెట్లను ఒక అక్రమార్కుడు రాత్రికి రాత్రి మాయం చేశాడు. కాట్రేనికోన మండలం చెయ్యేరు పంచాయతీ పరిధిలోని గొరగన మూడి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న కొబ్బరి చెట్లను ఒక అక్రమార్కుడు మంగళవారం రాత్రి వేళ్ళతో సహా పెకలించి వేశాడు. గతంలో వీటిని చెట్టు పట్టా పథకం కింద ఎస్సీ సామాజిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చింది. ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వీటిని లీజుకు తీసుకున్నాడు. ఈ చెట్లు వెనకాల ఉన్న వరి చేనును కప్పే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు ఈ చెట్లు అడ్డంకిగా మారాయి. కొబ్బరి చెట్లు తొలగిస్తే రూ 50 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. దీంతో రాత్రికి రాత్రే జెసిబి సహాయంతో వేళ్ళతో సహా ఈ కొబ్బరి చెట్లను పెకలించేశారు. ఆర్ అండ్ బి సిబ్బంది ఏం చేస్తున్నారు: తమ శాఖకు చెందిన కొబ్బరి చెట్లు మాయం చేస్తున్నారన్న సంగతి ముందే సమాచారం ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి సిబ్బంది స్పందించలేదు. గతంలో ఇదే ప్రాంతంలో ఒక నిద్ర గన్నేరు చెట్టుని సైతం పట్టపగలు నరికి ట్రాక్టర్ల పై తరలించి అమ్ముకున్నారు. ఈ వార్తలు బయటకు పొక్కిన ఆర్ అండ్ బి సిబ్బంది స్పందించకపోవడంతో మరలా కొబ్బరి చెట్లను కూడా మాయం చేశారు. సిబ్బంది పాత్ర పై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు ఒకరు తెలిపారు. ఈ విషయమై ఆర్ అండ్ బి జే రమేష్ ను వివరణ కోరగా విచారించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి నష్టాన్ని భర్తీ చేస్తామని, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కలిసిన. టీటీడీ జంగా జడ్పిటిసి కోటయ్య





**మాచవరం ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను పల్నాడు ప్రాంతానికి చెందిన టిటిడి పాలకమండలి సభ్యులు మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పిడుగురాళ్ల జెడ్పిటిసి జంగా కోటయ్య మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మీరు ఇరువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో టిడిపి మరింత పుంజుకుందని రాబోయే కాలంలో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని టీటీడీ పాలక మండల సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. విద్యారంగంలో నేను మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రి మరియు విద్యా శాఖ మంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలు చేస్తున్నారని పిడుగురాళ్ల జెడ్పిటిసి జంగాకోట అన్నారు

## ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** పర్వత కలిగిన ఇల్లు కోసం అడిగిన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించడమే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అబ్రబోయిన స్వామి ,మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. బుధవారం దోమకొండ ముత్యంపేట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించుకొని గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వస్త్రాలు అందజేశారు. మే నెలలో ప్రభుత్వం ఈ పథకం కింద మరిన్ని ఇండ్లు మంజూరు ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ముత్యంపేట్ సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి నాయకులు రమేష్ బాల్ రెడ్డి గంగమని తదితరులు పాల్గొన్నారు.

## గూడు లేని ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ లు గృహ ప్రవేశాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించగా, ప్రజాప్రతినిధులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల గృహ కలను నెరవేర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. గూడెం గ్రామంలో సామూహికంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరగడం ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని, ప్రతి కుటుంబానికి భద్రమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, లబ్ధిదారులు సౌకర్యవంతంగా జీవించేలా అన్ని వసతులు కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు, అధికారులు కలిసి పనిచేస్తే కామారెడ్డి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో, అధికారులు, డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్, గూడెం శ్రీనివాస్ ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, ఐరనీ సందీప్, గంప ప్రసాద్ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనాభా గణన-2027 స్వీయ గణనను పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. జనాభా గణన-2027లో భాగంగా ప్రారంభమైన "స్వీయ గణన" ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ప్రధాన గణన అధికారి ఆశిష్ సంగ్వాన్ గురువారం కలెక్టరేట్‌లో తన కుటుంబ వివరాలను స్వయంగా పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన-2027 పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని తెలిపారు. మొదటి దశలో భాగంగా స్వీయ గణన 26-04-2026 నుండి 10-05-2026 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాను స్వయంగా వివరాలు నమోదు చేశానని తెలిపారు. ప్రతి పౌరుడు మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా https://se.census.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి సులభంగా స్వీయ గణన పూర్తి చేయవచ్చని తెలిపారు. నమోదు అనంతరం ప్రతి వ్యక్తికి 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) వస్తుందని, దానిని భద్రపరచి ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు అందజేయాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ మే 10వ తేదీలోపు స్వీయ గణన పూర్తి చేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు అందించే సమాచారం పూర్తి గోప్యంగా ఉంచబడుతుందని, భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పనలో ఈ సమాచారం కీలకమని వివరించారు.

# ఈ డ్రింక్స్ తాగితే లివర్ కు మస్తు రిలీఫ్ వస్తుంది..! సూపర్ గా పని చేస్తుంది..!



లివర్ శరీరంలో హానికర పదార్థాలను బయటకు పంపే ప్రధాన అవయవం. అయితే అది బాగా పనిచేయాలంటే కొన్ని సహజమైన డ్రింక్ లను రోజూ తీసుకోవడం అవసరం. ఇవి కాలేయాన్ని శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచే విధంగా సహాయపడతాయి. ఇప్పుడు అలాంటి ఉత్తమమైన డ్రింక్ ల గురించి తెలుసుకుందాం. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో లివర్ ఒకటి. ఇది శరీరంలో ఉన్న హానికరమైన విష పదార్థాలను బయటకు పంపించే క్రమంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జీవనశైలి, ఆహారం, కాలుష్యం వల్ల లివర్ సరిగా పనిచేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటప్పుడు ఈ సహజ డ్రింక్ లను కొన్ని రోజులు ఉపయోగించి కాలేయాన్ని శుభ్రపరచుకోవచ్చు.ప్రతి ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగండి. ఇది కాలేయాన్ని శుభ్రపరిచే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే మీరు తేలికపాటు అనుభూతి పొందుతారు. రోజూ తాజా బీట్రూట్ రసం తాగటం వల్ల లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో ఉన్న బెటలైన్స్ అనే రసాయనాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ కాలేయ కణాలను నయం చేస్తాయి. కొత్త కణాల ఏర్పాటుకు తోడ్పడతాయి. గోరువెచ్చని నీటిలో అర టీ స్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే.. ఇది శరీరంలోని జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే కాలేయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించి దాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజుకి రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం ద్వారా లివర్ లో ఉన్న కొవ్వును తగ్గించవచ్చు. దీనిలోని కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. గోరువెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగండి. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం కాలేయాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 లేదా 2 టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరిగి లివర్ డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. క్యారెట్, బీట్రూట్, ఆకుకూరల మిశ్రమంతో చేసిన వెజిటబుల్ జ్యూస్ నిత్యం తాగడం వల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి శరీరానికి డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. డాండెలియన్ రూట్.. ఈ చెట్టు వేరు నుంచి తయారయ్యే టీ బైల్ స్రవణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో కీలకంగా పని చేస్తుంది. రోజుకి 2-3 కప్పులు తాగవచ్చు. క్రాన్బెర్రీలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని రిపేర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక గ్లాసులో 75 శాతం నీరు, 25 శాతం క్రాన్బెర్రీ రసం కలిపి తాగడం ఉత్తమం. మిల్క్ థిస్టిల్ అనే మూలిక టీ రూపంలో తీసుకుంటే కాలేయ కణాలను రక్షించడమే కాకుండా.. అవి తిరిగి పునరుత్పత్తి కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తాగవచ్చు.ఈ డ్రింక్ లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే ఏవైనా తీవ్రమైన లివర్ సమస్యలు ఉంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



నేటి యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు..ఆరోగ్యాన్ని గుల్ల చేసే కారకాల్లో పొగాకు ముందు వరుసలో ఉంటుంది. దీని వినియోగం మొత్తం ఆరోగ్యానికి హానికరం అని మనందరికీ తెలిసినప్పటికీ.. జీవనశైలిలో వీటి వినియోగాన్ని దూరం చేయడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు పొగాకు వాడకం వల్లే సంభవిస్తున్నాయి. నిజానికి, ధూమపానం మానేయాలని నిర్ణయించుకున్న క్షణమే శరీరం నిమిషాల్లోనే నయం కావడం ప్రారంభిస్తుంది. మళ్లీ జీవితంలో పొగాకు ముట్టుకోకుండే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. 20 నిమిషాలు, 12 గంటలు, 9 నెలలు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల తర్వాత.. ఇలా ఏ స్థాయిలో ధూమపానం మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో కూడా నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో కలిగించే మార్పులు భవిష్యత్తులో ధూమపానం మానేయడానికి మనల్ని ప్రోత్సహిస్తాయి. ధూమపానం మానేసిన 20 నిమిషాల్లోనే, హృదయ స్పందన రేటు, రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటం ప్రారంభమవుతుంది. సిగరెట్ పొగలో కనిపించే కార్బన్ మోనాక్సైడ్ అనే హానికరమైన వాయువు, ధూమపానం మానేసిన 12 గంటల తర్వాత రక్తప్రవాహంలోకి వెళ్లడం ప్రారంభిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. గుండె, ఊపిరితిత్తులపై భారాన్ని తగ్గిస్తుంది. అదే ధూమపానం మానేస్తే.. 24 గంటల తర్వాత గుండెపోటు ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. పొగాకు ద్వారా ప్రవేశించే విష పదార్థాలను శరీరం స్వయంగా శుభ్రపరుస్తుంది. ధూమపానం మానేసిన 48 గంటల తర్వాత నరాల చివరలు పునరుత్పత్తి చెందడం ప్రారంభిస్తాయి. దీని వలన రుచి, వాసన తెలిపే ఇంద్రియాలు మెరుగుపడతాయి. ఈ సమయానికి నికోటిన్ అంతా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ధూమపానం మానేసిన 1 నుంచి 3 నెలల తర్వాత ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడటం ప్రారంభమవుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. శారీరక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ స్థిరీకరించబడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులలో సిలియా అని పిలువబడే చిన్న వెంట్రుకల లాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవి ధూమపానం మానేసిన 9 నెలల తర్వాత తిరిగి పెరగడం, సరిగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దగ్గు, శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. ధూమపానం మానేసిన ఏడాది తర్వాత, ధూమపానం చేసేవారితో పోలిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి తగ్గుతుంది. గుండె, రక్త నాళాలు, ఊపిరితిత్తులు తమను తాము మరమ్మతు చేసుకుంటూనే ఉంటాయి. 5 ఏళ్ల తర్వాత పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం క్యాన్సర్ల ప్రమాదాలు కూడా బాగా తగ్గుతాయి. ధూమపానం మానేసిన పదేళ్ల తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్తో చనిపోయే ప్రమాదం సగానికి సగం తగ్గుతుంది. స్వరపేటిక, క్లోమ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ధూమపానం మానేసిన 15 నుంచి 20 సంవత్సరాల తర్వాత కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం సాధారణ స్థితికి చేరుతుంది. స్ట్రోక్, అనేక రకాల క్యాన్సర్ల దీర్ఘకాలిక ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి.

# డోన్ మండలంలో ప్రకృతి వ్యవసాయం శిక్షణ



**డోన్ ఏప్రిల్ 29 (అఖండ భూమి) :** డోన్ మండలంలో ఏడిఏ మేడం ఆధ్వర్యంలో బుధవారం ఆర్ఎస్కే సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం 28, 29 తేదీల్లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతు పెద్దయ్య పొలంలో ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్స్తో పాటు పిఎండిఎస్ విత్తనాల ప్రాముఖ్యతపై ప్రాయోగికంగా అవగాహన కల్పించారు. సీడ్ బాల్స్ ప్రదర్శన కూడా నిర్వహించారు. బిఆర్సి సెంటర్లో వివిధ ఇన్పుట్స్, కషాయాలు, ద్రావణాల తయారీ, వినియోగ విధానం మరియు నివారణ చర్యలపై సిబ్బందికి వివరించారు. ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ విధానం, వాటి ప్రయోజనాలను తెలియజేశారు. డిఆర్పియం మరియు హాఫ్ మూన్ మోడల్స్ ఏర్పాటు చేసి వాటి ఉపయోగాలను వివరించారు. రెండవ రోజు డోన్ మార్కెట్ యార్డ్లో జరిగిన కార్యక్రమంలో ఎల్నినో ప్రభావం నేపథ్యంలో ఖరీఫ్ పంటల ఎంపిక, రైతులు పాటించవలసిన పద్ధతులపై ఏవో శ్రీనివాసులు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వాతావరణ మార్పులను సమర్థంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మేడం, ఏవో శ్రీనివాసులు, ఆర్ఎస్కే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎఫ్ ఎం టిలు, ఐ సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటీ లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటీ లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్కేక్లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

# వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు







చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.



2 / 5

షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా



పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

# జర్నలిస్టును హత్య చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి ఏపీయూడబ్ల్యూజే



**కర్నూలు ప్రతినిధి (వెల్దుర్తి) ఏప్రిల్ 29 (అఖండ భూమి) :** చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఏబీఎన్ -ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీ జగన్మోహన్ రెడ్డి హత్య చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని వెల్దుర్తి ఏపీ ఓడబ్ల్యూజే కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. బుధవారం తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ కు ఏపీయూడబ్ల్యూజే మండల కమిటీ ఏపీయూడబ్ల్యూజే మండల ప్రెసిడెంట్ ఎం ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వినత పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తో మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ప్రత్యేక భద్రతా చట్టం తీసుకురావలెనని విన్నవించారు. చిత్తూరు జిల్లా వి.కోట మండలానికి చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురైన సంఘటన జర్నలిస్టు వర్గాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. సమాజంలోని అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడే విలేకరులపై ఇలాంటి దాడులు జరగడం పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు వంటిది. జర్నలిస్టుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం గతంలో రాష్ట్రాలకు సలహాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా చట్టం లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో వెల్దుర్తి మండల విలేకరులమంతా ఏకగ్రీవంగా ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికా రంగానికి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతూ మా డిమాండ్లను మీ దృష్టికి తీసుకువస్తున్నాము అని తెలిపారు. నిందితుల అరెస్ట్: శ్రీ జగన్మోహన్ రెడ్డి హత్య కేసులో నిందితులను వెంటనే గుర్తించి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.

**ప్రత్యేక భద్రతా చట్టం:** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు తక్షణమే "ప్రత్యేక జర్నలిస్టుల భద్రతా చట్టం" తీసుకురావాలి. పోలీసు రక్షణ: విధి నిర్వహణలో ఉన్న విలేకరులకు రక్షణ కల్పించాలి. విలేకరుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి దర్యాప్తు చేసేలా యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి.

**బాధిత కుటుంబానికి సహాయం:** మృతుడు జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం/ఉపాధి కల్పించాలి.

**హెల్ప్ లైన్ ఏర్పాటు:** భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జిల్లా స్థాయిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ మరియు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కావున, మా ఈ వినతిని ఉన్నతాధికారులకు మరియు ప్రభుత్వానికి చేరవేసి, జర్నలిస్టుల ప్రాణాలకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీర్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య, తాజ్ బాబా, సుదర్శన్ రెడ్డి, అశోక్, చిన్న రాజు, ఒమేంద్ర, రాజశేఖర్, శేఖర్, చిన్న, మారెన్న, అంజి, వీరేష్, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# సుధీర్ బాబు నమ్మాడు.. ఈగోల వల్లే ఆ సినిమా సరిగ్గా తీయలేకపోయా: హర్షవర్ధన్

నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ తన మామా మశ్చీంద్ర మూవీ పరాజయానికి తన తప్పులే 80 శాతం కారణమని వెల్లడించారు. ఈగో క్లాషెస్, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలపై అవగాహన లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. తన తొలి చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ విడుదల కాలేదని, ఈ అనుభవాలు తనకు గుణపాఠాలని తెలిపారు. దర్శకుడు, నటుడు హర్షవర్ధన్ ఓ ఇంటర్వ్యూలో తన ఇటీవల విడుదలైన చిత్రం మామా మశ్చీంద్ర పరాజయం గురించి, అలాగే తనకు దర్శకుడిగా ఎదురైన సవాళ్లు, నేర్చుకున్న గుణపాఠాల గురించి వివరించారు. మామా మశ్చీంద్ర పరాజయానికి సుమారు 80 శాతం తన నిర్ణయాలే కారణమని ఆయన అంగీకరించారు. ఈగోలు, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మామా మశ్చీంద్రకు ముందు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే చిత్రానికి తాను దర్శకత్వం వహించినట్లు హర్షవర్ధన్ తెలిపారు. యాంకర్ శ్రీముఖి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రం 2018లోనే పూర్తయినప్పటికీ, నిర్మాతల సమస్యల కారణంగా ఇంకా విడుదల కాలేదని చెప్పారు. ఇది తన మొదటి దర్శకత్వ ప్రయత్నం అని, ఈ సినిమా ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని భావించినట్లు పేర్కొన్నారు. సుధీర్ బాబు మొదటి నుంచి తనపై నమ్మకంతో ఉన్నారని, దర్శకుడిగా తనకు అవకాశం ఇవ్వడానికి ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత పరిస్థితులు మారినప్పుడు, సుధీర్ బాబు శ్రీదేవి సోడా సెంటర్ చిత్రంలో నటిస్తున్న సమయంలో, హర్షవర్ధన్‌తో కలిసి ఒక ఎంటర్‌టైనర్ చేయాలనే ఆలోచనకు వచ్చారని వివరించారు. సుధీర్ బాబుకు కథ నచ్చడంతో, పెద్ద బడ్జెట్ సినిమాకు అవసరమైన బాధ్యతలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం తన తప్పు అని హర్షవర్ధన్ అంగీకరించారు. "ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా కన్విన్స్ చేయాలి, ఎంత ఎఫర్ట్ పెట్టాలి" అనే విషయాలపై తనకు అవగాహన లేకపోవడం వల్ల అనుకున్న విధంగా సినిమాను తీయలేకపోయానని పేర్కొన్నారు. సమస్యలు మొదట్లోనే తనకు తెలిసిపోయినా, ఓవర్‌కాన్ఫిడెన్స్‌తో ముందుకు వెళ్లడం, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, అజ్ఞానం వంటివి సినిమా పరాజయానికి దారితీశాయని ఆయన అన్నారు. పెద్ద నష్టం రాకముందే చిన్న నష్టంతో గుణపాఠాలు నేర్చుకోవడం మంచిదని, తన విషయంలో అదే జరిగిందని తెలిపారు. "రూ. 100 సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా? రూ. 10,000 కోట్లు సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా?" అనే ఉదాహరణతో చిన్న తప్పిదాల నుంచి నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తాను వేగంగా ఆలోచిస్తానని, తన వేగానికి అడ్డుపడితే అనుకున్నది పలచబడిపోతుందని, ఇది తన సమస్య అని హర్షవర్ధన్ పేర్కొన్నారు. నటుడిగా బిజీగా ఉన్నప్పటికీ, దర్శకుడిగా తన క్రాఫ్ట్‌ను నిరూపించుకోవాలనే తపనతోనే ఈ మార్గంలోకి వచ్చానని, ఈ అనుభవాలు తనకు మరింత పరిపక్వతను నేర్పాయని ముగించారు.

# ఆ సినిమా నాకు చాలా స్పెషల్.. కానీ ఆ పాత్ర అస్సలు నచ్చలేదు.. హీరోయిన్ సంగీత..





దక్షిణాదిలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో సంగీత ఒకరు. తక్కువ సమయంలోనే నటిగా అలరించి మెప్పించింది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సహాయ నటిగా అలరిస్తుంది. సంగీత అంటే ఠక్కున గుర్తొచ్చే చిత్రం ఖడ్గం. ఈ సినిమాలో అమాయకమైన నటనతో కట్టిపడేసింది. టాలీవుడ్ హీరోయిన్ సంగీత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సంగీత ఖడ్గం సినిమా తన కెరీర్‌లో అత్యంత కీలకమైన, మరచిపోలేని అనుభవాలను అందించిన చిత్రంగా పేర్కొన్నారు. ఈ సినిమా తన జీవితానికి, కెరీర్‌కు ఒక మలుపు అని ఆమె అన్నారు. ఖడ్గంలో తనకు ఎన్నో మంచి అనుభవాలు ఉన్నాయని, ఇదొకటి అని చెప్పడం కష్టం కానీ, ఈ సినిమా తన కెరీర్‌నే మార్చివేసిందని వివరించారు. షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుంటూ, అప్పటికి దర్శకుడు వంశీ తప్ప తనకు యూనిట్‌లో ఎవరూ తెలియదని సంగీత తెలిపారు. మేకప్ మ్యాన్ తన ముఖానికి పసుపు రంగు మేకప్‌ను, రోజ్ ఇక్కడ, జుట్టు నిటారుగా, జిడ్డుగా ఉండేలా చేశాడు అని, ఇది పూర్తిగా తప్పుగా ఉందని ఆమె అన్నారు. మేకప్ ఎప్పుడూ నటీనటులకు ప్లస్ అవ్వాలి కానీ, తనకు అది మైనస్ మైనస్ మైనస్ గా అనిపించిందని సంగీత పేర్కొన్నారు. మేకప్ పూర్తయ్యాక, అద్దంలో తనను తాను చూసుకోవడానికి కూడా సిగ్గుపడ్డానని, బయటకు వచ్చి షాట్ ఇవ్వడానికి భయపడి, వంశీని లోపలికి వచ్చి చూడమని కోరానని తెలిపారు. వంశీ వచ్చి, "అరే, బాగుందే. పర్‌ఫెక్ట్, ఫెంటాస్టిక్. అవుట్ ఆఫ్ ద వరల్డ్ యు ఆర్!" అని ప్రశంసించడంతో ఆమె ఆశ్చర్యపోయానని.. ఇది వంశీకి అలవాటైన మాటలని, ఆయన అద్భుతమైన ప్రశంసలతో వెంటనే షూటింగ్ ప్రారంభించమని చెప్పారని సంగీత గుర్తు చేసుకున్నారు. బయటకు వెళ్లిన తర్వాత యూనిట్ సభ్యులు "బాగుంది, బాగుంది" అని అన్నా, అక్కడి జనంలో కొందరు "వంశీకి పిచ్చి పట్టిందా? ఈ అమ్మాయిని వేశారేంటి? రవితేజ పక్కన ఈ అమ్మాయా?" అని గుసగుసలాడటం విన్నానని, ఆ మాటలు తన ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయని ఆమె చెప్పారు. సినిమా విడుదలైన తర్వాత కూడా తాను థియేటర్‌లో చూడలేదని, చెన్నైలో ఒక ప్రివ్యూ థియేటర్‌లో చూశానని, అప్పుడు కూడా సినిమా ప్రభావం తనకు పూర్తిగా అర్థం కాలేదని తెలిపారు. అయితే, ఖడ్గం విడుదలైన తర్వాత ఇక్కడ వచ్చిన స్పందన చూసి, సినిమా ఎంతటి విజయం సాధించిందో, ఎంతటి ప్రభావం చూపిందో తెలిసిందని సంగీత వివరించారు. అందుకు దర్శకుడు వంశీకి ఎల్లప్పుడూ ధన్యవాదాలు చెబుతానని అన్నారు. ఖడ్గంలో "ఒక్క ఛాన్స్" డైలాగ్ గురించి అడిగినప్పుడు, అది ఏడుస్తూ చెప్పాల్సిన సందర్భం అని, మళ్లీ చెప్పాలంటే కష్టం కానీ, చెప్పడానికి ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. నటిగా తన కెరీర్‌లో క్లాసికల్ డాన్స్‌తో కూడిన సినిమాలో నటించాలనే తన కల ఇంకా ఉందని, తాను ఇంకా నటిస్తున్నానని, జీవితం ఉందని పేర్కొన్నారు. ఈ అబ్బాయి చాలా మంచివాడు సినిమాలో ఒక చిన్న క్లాసికల్ డాన్సర్ పాత్ర చేసినా, అది డాన్స్ బేస్డ్ సినిమా కాదని సంగీత వివరించారు.

# రాధికకు ఆఫర్స్ రావడం లేదా.? లేక కావలనే బ్రేక్ తీసుకుంటుందా.?





నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపోయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది.

# సినిమాలో ఆయన కూడా ఉన్నాడు.. కానీ ఎడిటింగ్‌లో తీసేశాం.. ఆడియన్స్‌కు షాక్ ఇచ్చిన అనిల్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సంక్రాంతి కానుకగా విదులైన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ కూడా నటించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో దుమ్మురేపింది. సుమారు రూ. 400కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో మెగాస్టార్ వింటేజ్ లుక్ లో కనిపించి మెప్పించారు. మెగాస్టార్ వింటేజ్ లుక్స్ మాత్రమే కాదు ఆయన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో చిత్రయూనిట్ తో పాటు మెగా అభిమానులంతా ఆనందంలో తేలిపోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో దర్శకుడు అనిల్ రావిపూడి క్రేజ్ మరింత పెరిగిపోయింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఒక హీరో కోసం కథ రాసేటప్పుడు ఆయనపై పూర్తి ప్రేమ, అభిమానం ఉండాలని, అప్పుడే కథ సహజంగా, అద్భుతంగా వస్తుందని అన్నారు. చిరంజీవి లాంటి స్టార్ హీరో కోసం కథ రాసేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించానని ఆయన పేర్కొన్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలో హీరో ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. మొదట యాక్షన్ ఎపిసోడ్‌తో కథను ఓపెన్ చేయాలని అనుకోలేదని, బట్టలు ఆరేసుకునే వరప్రసాద్‌ను ఒక ఆంటీతో గొడవపడే సీన్‌తోనే పరిచయం చేయాలని ముందే అనుకున్నా.. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా యాక్షన్ ఓపెనింగ్ అనేది కామన్, దాన్ని బ్రేక్ చేసి ఒక సాధారణ విడాకులు తీసుకున్న భర్త దైనందిన జీవితాన్ని చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఆయన పాత్రను పరిచయం చేయాలనుకున్నా.. ఆ తర్వాత నుంచే చిరంజీవి గారి మాస్ యాంగిల్, హీరోయిజం ఎలివేట్ చేశామని అనిల్ తెలిపాడు. అంతేకాకుండా సినిమాలో ఋఎం గణేష్‌తో చిత్రీకరించిన ఒక ఓ ఎపిసోడ్‌ను సినిమా నుంచి తొలగించినట్లు అనిల్ రావిపూడి తెలిపారు . రాసినప్పుడు, తీసినప్పుడు బాగానే అనిపించినా, ఎడిటింగ్ లో చూసినప్పుడు అది అనవసరంగా అనిపించిందని, కథా ఫ్లో డిస్టర్బ్ చేస్తోందని అనిపించింది. ఈ 6-7 నిమిషాల నిడివి గల సన్నివేశాన్ని తొలగించడం వల్ల సినిమాకు మంచి వేగం వచ్చిందని, చిరంజీవి గారు ఒక్కే అన్నారని అనిల్ తెలిపాడు. అలాగే సినిమా షూటింగ్ అంతా సజావుగా సాగిందని.. ప్రతిరోజు ఓ పండగలా జరిగిందని అనిల్ తెలిపాడు.

# కేకపెట్టించిన కుర్ర భామ.. పూజిత పొన్నాడ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా





కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559